వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 01 అక్టోబర్ 2023


## జగనన్న ఆరోగ్య సురక్షలో ప్రజలందరికీ ఉచిత సేవలు : ఎంపీ మిథున్‌రెడ్డి

**కలికిరి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రజలందరికీ ఉచితంగా వైద్య సేవలు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయమని రాజంపేట పార్లమెంటు సభ్యుడు పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి అన్నారు. శనివారం కలికిరి పంచాయతీ ఆవరణంలో జరి గిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడితే ఎక్కడ పేద విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం చదువుకొని ఉన్నత స్థానాలకు వెళ్తారో అని తెదేపా నాయకులు కోర్టుకు వెళ్లి స్టేలు తెచ్చి అడ్డుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతోందని ఎంపీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగయ్య, తహసీల్దార్ భాగ్యలత, వైద్యాధికారులు చిన్నరెడ్డప్ప, కావ్యగంధ, మహల్ ఆసుపత్రి ఈఎన్‌టీ వైద్యులు చైతన్య, కలికిరి పంచాయతీ ఈవో ఉదయ్‌కుమార్, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి బాటలో శిల్పారామం..

**కడప కార్పొరేషన్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:**



కడప శిల్పారామంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని శిల్పారామం రాష్ట్ర పరిపాలన అధికారి, చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ డి.శ్యాంసుందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం కడప శిల్పారామాన్ని సాయంత్రం సందర్శించారు. జరుగుతున్న అభివృద్ధి పనులనఉ ఆయన పరిశీలించారు. బోటింగ్ తదితర వాటిని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధాన ముఖ ద్వారం వద్ద స్టాల్స్‌ను వెనకకు మారుస్తున్నామని తెలిపారు ఇంకా కొన్ని గేమ్స్ స్టాల్స్‌ఉ సరి చేయనున్నామని ఫౌండేషన్ చుట్టూ లైటింగ్ బల్బ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. చేతివృత్తుల వారికి రూ.1400 లేక్ స్టాల్స్‌ను ఇస్తున్నట్లు తెలిపారు. మెయిన్ గేటు దగ్గర వైఎస్ఆర్ బొమ్మను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శిల్పారామం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో

# వైద్య, ఆరోగ్య రంగానికి పెద్దపీట

### జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాష, మేయర్ సురేష్‌బాబు





**కడప సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేయడం జరుగుతుందని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష, నగర మేయర్ కే. సురేష్ బాబు సంయుక్తంగా పేర్కొన్నారు. శనివారం స్థానిక మారుతీ నగర్ ప్రాంతంలోని అర్బన్ హెల్త్ సెంటర్ నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అంజాద్ భాష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమం ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ముఖ్య ఉద్దేశం అన్నారు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ వాలంటీర్లు, ఏఎన్ఎంలు, గృహసారథులు, వారందరూ కూడా గత 15 రోజుల నుండి ప్రతి గడపకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని అక్కడే వారి ఇంటి వద్దనే బ్లడ్ ప్రెషర్, షుగర్‌ను పరీక్షించి అక్కడే వారికి టోకెన్ ఇవ్వడం జరిగిందన్నారు. 15 రోజులు నుండి సర్వే చేసి తిరిగిన ప్రాంతాల వాళ్ళందరికీ కూడా ఈరోజు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో స్పెషలిస్ట్ డాక్టర్లతో వైద్య పరీక్షలు చేయడం జరిగిందని అన్నారు. గైనకాలజిస్టులు, ఆర్థోపెడిక్ డాక్టర్లు, చిన్నపిల్లల నిపుణులు, ఉన్నారని, కంటికి సంబంధించి, ఇతర ఐదు మంది డాక్టర్లు కూడా ఉన్నారన్నారు. వాలంటీర్లు ఏఎన్ఎంలు మీ ప్రాంతాలకు వచ్చినప్పుడు మీరు లేని పక్షంలో, మీరు మీ ప్రాంతంలోని అర్బన్ హెల్త్ సెంటర్ కు శిబిరం జరుగు సమయంలో నేరుగా వచ్చి పరీక్షలు చేయించుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ శిబిరంలో అనేక రకాల కౌంటర్లు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని హెల్ప్ డెస్క్, స్పాట్ కౌంటర్, వివిధ పరీక్షలు కూడా ఇక్కడే నిర్వహించడం జరుగుతుందని, ఈసీజీ, రక్త పరీక్షలు అన్ని రకాల పరీక్షలు చేయడంతో పాటు పెద్ద ఆసుపత్రులకు కూడా రెఫర్ కూడా ఇక్కడి నుండే చేయడం జరుగుతుందని అన్నారు. అందుకు సంబంధించి కూడా ఇక్కడ ఆరోగ్య మిత్ర డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కడప నియోజకవర్గంలో నాగరాజు పేటకు సంబంధించి అర్బన్ హెల్త్ సెంటర్ ప్రాంతంలో మొదటి క్యాంపు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ క్యాంపును తనతోపాటు నగర మేయర్, మున్సిపల్ కమిషనర్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ శిబిరానికి పెద్ద ఎత్తున మహిళలు రావడం జరిగిందని వారందరికీ ఆరోగ్య రక్షనే ప్రభుత్వ ధ్యేయంగా అని బాధ్యత వహించడం జరుగుతుందని అన్నారు. నగర మేయర్ కే సురేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని గత నెల 20 తేదీ నుండి 29 తేదీ వరకు ఇంటింటి సర్వే చేసి ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా అని ప్రజలకు ఆరోగ్య రక్షణ కల్పించడం జరుగుతుందని అన్నారు. కడప నగరంలో 12 అర్బన్ హెల్త్ సెంటర్లను నిర్మాణం చేసి ఈరోజు ఈ కార్యక్రమం చేపట్టడం భారతదేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఈ రాష్ట్రంలో చేపట్టడం జరిగిందన్నారు. వాలంటీర్ల ద్వారా, రథసారుల ద్వారా, ఏఎన్ఎం ల ద్వారా, ఇంటింటి సర్వే చేసి 5 ఏళ్ల పిల్లవాడి నుండి 70 సంవత్సరాల ముసలి వరకు ఆరోగ్యం గురించి ఆలోచించి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని చెప్పారు. అందరి ఆరోగ్యమే ఈ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తొలుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబు మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రిబ్బన్ కత్తిరించి, జ్యోతి ప్రజ్వలనగావించి ప్రారంభించారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు, స్టాలలోని సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకొని కొన్ని సూచనలు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీన్ చంద్, సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, నాయకులు అఫ్జల్ ఖాన్, నారపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, జిలాని, మల్లారెడ్డి, కిరణ్, కార్పొరేటర్లు రామ చంద్రయ్య, రవీంద్రనాథ్ రెడ్డి, రిజ్వాన్, రామకృష్ణారెడ్డి త్యాగరాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే నాగరాజు, వైద్యులు వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్రం కట్టింది... రాష్ట్రం వదిలేసింది

### రాజంపేట రైల్వే అండర్ బ్రిడ్జికి రూ.కోటి నిధులు దిక్కులేదా?

### అక్రమ కట్టడాలు పట్టించుకోరు... అభివృద్ధిపై స్పందించరు



ముళ్లకంపలతో మూసుకుపోయిన రాజంపేట రైల్వే అండర్ బ్రిడ్జి



అండర్ బ్రిడ్జి నిలిచిపోవడంతో పట్టాలపైనే జనం నడక

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త**

పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రమైన రాజంపేటపై పేరు గొప్ప... ఊరు దిబ్బ అన్న చందంగా మారింది. డివిజన్ కేంద్రంగా, నియోజకవర్గ కేంద్రంగా అన్ని హంగులు ఉన్న అల్లుడి నోట్లో శని అన్నట్లు నేతల నిర్లక్ష్యం అభివృద్ధికి శాపంగా మారింది. ఇది ప్రజలకు కష్టంగా మారింది. ప్రతిరోజు దిష్టిబొమ్మలా ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా రాజంపేట రైల్వే అండర్‌బ్రిడ్జి అ ప్రోచ్ రోడ్డు దుస్థితి ఇది. ఆరేళ్ల క్రితం చేపట్టిన రైల్వే అండర్‌బ్రిడ్జిని రైల్వేశాఖ నాలుగేళ్ల క్రితమే పూర్తి చేసింది. అండర్‌బ్రిడ్జి నిర్మాణం తర్వాత రాష్ట్ర వాటాగా రైల్వే అండర్‌బ్రిడ్జికి ఇరువైపులా సుమారు 600 మీటర్లు అప్రోచ్ రోడ్డును నిర్మించాల్సి ఉంది. రాయచోటివైపు అప్రోచ్‌రోడ్డు నిర్మించేందుకు ఎలాంటి అడ్డంకులు లేవు. రాజంపేట వైపు ఆర్ఎస్ రోడ్డులో ప్రభుత్వ స్థలంలోనే అక్రమ కట్టడాలున్నాయి. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఇళ్ల నిర్మాణం జరిగింది. అయితే వారు కోర్టుకు వెళ్లినా నిబంధనల మేరకు పనులు చేపట్టేందుకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే రాజకీయ కారణాలతో అప్రోచ్ రోడ్డు నిర్మాణం, ఆక్రమణల తొలగింపును సాకు చూపి నిలిపివేశారు. ఇద్దరు ఐఎఎస్ అధికారులు మారినా ఆక్రమణలు తొలగించలేకపోయారు. ఆక్రమణలు తొలగిస్తే తప్ప అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపట్టలేమని ఆర్ అండ్ బి అధికారులు చేతులు ఎత్తారు. మరోవైపు మున్సి పాలిటికి ఏమి చేయలేని పరిస్థితి ఏర్పడింది. రెవెన్యూ, ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులు తలచుకుంటే ఆక్రమణల తొలగింపు పెద్దకష్టమేమి కాదు. కాదంటే అధికారుల్లో చిత్తశుద్ధి లోపించింది. అధికారపార్టీ నేతలకు పట్టించుకునే వ్యవధి లేదు. సుమారు 2 వేల మంది విద్యార్థులు గతంలో రైల్వేగేటు ఉన్నప్పుడు రాకపోకలు జరిపేవారు. 20 గ్రామాల ప్రజలు ఇదే దారిలో వెళ్లేవారు. అండర్‌బ్రిడ్జి నిర్మాణంతో రైల్వేగేటు క్రాసి ంగ్ గేటును మూసివేశారు. నేటికి ప్రమాదమని తెలిసినా తుమ్మల అగ్రహారం, సరస్వతిపురం, జానీబాషాపురం ప్రాంతాల ప్రజలు రైలుపట్టాలపైనే నడిచి వెళుతున్నారు. ఇటీవలే ఆర్‌యుబి సాధన సమితి నేతలు ఆర్‌డిఒ జి.రామక్రిష్ణారెడ్డిని, ఆర్అండ్ బి ఇఇ సహదేవరెడ్డిని మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్దన్‌రెడ్డిని కలిసి ఆర్‌యుబి సమస్యను పరిష్కరించాలని కోరారు. అయినా ఏఒక్క అధికారి స్పందించినా పాపాన పోలేదు. మరోవైపు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో గడప గడపకు వస్తామని చెబుతున్నా అధికారపార్టీ ప్రజాప్రతినిధులు వచ్చినప్పుడే నిలదీస్తామని, రైల్వే అండర్‌బ్రిడ్జికి ఇరువైపుల ఉన్న ప్రజలు చెబుతున్నారు. కోటి రూపాయలు నిధులు వెచ్చిస్తే ఆర్‌యుబి అప్రోచ్‌రోడ్లు పూర్తవుతాయి. కోటి రూపాయల నిధులకు రాష్ట్ర ప్రభుత్వానికి గతిలేదా అంటూ ప్రజలు విమర్శిస్తున్నారు. నియోజకవర్గ కేంద్రంలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

## జిల్లా వ్యాప్తంగా టిడిపి ఆధ్వర్యంలో మోత మోగిద్దాం కార్యక్రమం





**ప్రొద్దుటూరు / ప్రొద్దుటూరుఅర్బన్, ఖాజీపేట సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

టిడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ఖండిస్తూ సియం సురేష్ నాయుడు నేతృత్వంలో ఈ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన 'మోత మోగిద్దాం' అనే పేరుతో శనివారం సాయంత్రం నిరసన కార్యక్రమం పాత బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తియార్,మైనార్టీ నాయకులతో పాటు పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

**నల్లబోతుల ఆధ్వర్యంలో మోత మోగిద్దాం**

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బ్రాహ్మణి పిలుపుమేరకు శనివారం పట్టణంలోని పదవ వార్డు నందు టిడిపి పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, నల్లబోతుల నాగరాజు ఆధ్వర్యంలో మోత మోగిద్దాం నిరసన కార్యక్రమం విజయవంతం చేసినట్లు నల్లబోతుల నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఇవి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిందని కనీసం ఈ మోత వలన తాడేపల్లి ప్యాలెస్ లోకి వినపడేలా మోత మోగిద్దాం కార్యక్రమం చేస్తున్నామని చెప్పారు. తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు మాట్లాడుతూ అవినీతిపరులకు అధికారం ఇస్తే నిజాయితీపరులు జైలు పాలవుతారు అనేదానికి నిదర్శనమే జగన్ చేస్తున్న అరెస్టులు అన్నారు. 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎటువంటి మచ్చలేని నాయకుడు చంద్రబాబు నాయుడు కానీ జగన్ అధికారము అడ్డం పెట్టుకొని అవినీతి కేసుల్లో ఇరికించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నల్లబోతుల పావని, తెలుగు యువత నాయకులు ఎమ్మనూరు ఆంజనేయులు పల్లా సాయిరాం వార్డు ప్రజలు పాల్గొని సంఘీభావం తెలిపారు.

**మోత మోగిద్దాం కార్యక్రమంలో టిడిపి శ్రేణులు**

**ఖాజీపేట :** చంద్ర బాబు నాయుడు గారికీ మద్దతుగా మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆదేశాల మేరకు మోత మోగిద్దాం కార్యక్రమం మండలంలోని డయంఖాన్ పల్లెలో ఖాజీపేట మండల టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు మాట్లాడుతూ ఈ రాక్షస పాలన త్వరలోనే అంతమవు తుందని రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం తధ్యమని అన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం నడవలేదని రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తుందని వైసిపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కార్యక్రమంలో ఖాజీపేట మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వరద ఆధ్వర్యంలో ...**

**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రొద్దుటూరు మాజీ ఎమ్మె ల్యే నంద్యాల వరదరాజు రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శనివారం 7 గంటల నుండి ఏడు గంటల 5 నిమిషాల వరకు స్థానిక శివాలయం కూడలిలో టిడిపి శ్రేణులు మోత మోగించారు. శివాలయం కూడలిలో పెద్ద ఎత్తున భూమి కూడిన టిడిపి శ్రేణులంతా కలిసి మనో హరం నిర్వహిస్తూ లీలలు ప్లేట్లను డప్పు వాయించడం లాంటి కార్య క్రమాలతో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. నంద్యాల వరదరాజులు రెడ్డి ప్లేటు పట్టుకొని డప్పు వాయిస్తూ చిందులు వేయడం విశేషం. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాజీ కౌన్సిలర్లు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం

### – జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



**రామాపురం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**

దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రతి పేదవాడికి మెరుగైన వైద్య సేవలందించాలని ప్రభుత్వం లక్ష్యమని కలెక్టర్ గిరీష పీఎస్ పేర్కొన్నారు. శనివారం మండలం లోని నల్లగుట్టపల్లె గ్రామ సచివాలయంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్, ప్రభుత్వ విప్, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతోందన్నారు. సీఎంకు ఇంత మంచి ఆలోచన రావడం మనందరి అదృష్టమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వైద్య సిబ్బంది ప్రతి ఇంటిని జల్లెడ పట్టి గడప వద్దకే ప్రజల ఆరోగ్య సమస్యలు గుర్తించి రోగులకు నాణ్యమైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఇక్కడ వైద్యం పొందుతున్న ప్రతి ఒక్కరికి పేరు రిజిస్టరు చేయించి వారి వ్యాధి నయం అయ్యే వరకు వైద్యులు పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. పేదలు ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బు మొత్తం జబ్బులకు ఖర్చు చేయడం జరుగుతోందని దీంతో ప్రభుత్వం ప్రతి పేద వాడికి ఉచితంగా వైద్యం అందించి ఆదుకోవాలనే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ హెల్త్ క్యాంప్‌లను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని మెరుగైన వైద్య సేవలు పొంది ఆరోగ్యంగా ఉండాలన్నారు. అనంతరం శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త ప్రభుత్వ విప్, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం పేదల కోసం శ్రమిస్తూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలనే తపనతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రతి మనిషికి జీవితంలో ఆరోగ్యం ఎంతో ముఖ్యమని ప్రజలు ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించగలరన్నారు. నేడు ప్రభుత్వం ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అన్ని రకాల జబ్బులకు మెరుగైన వైద్యం అందించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. సీఎం జగన్ ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసి అన్ని వ్యాధులకు ఉచితంగా కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం అందించడం జరుగుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా మంచి అనుభవం గల స్పెషలిస్టు డాక్టర్లతో రోగులకు వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రతి ఇంటికి వైద్యులు వెళ్లి రోగుల జబ్బు నయం చేసే విధంగా ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డా.కొండయ్య, తహసీల్దార్ అరవింద కిశోర్, ఎంపీడీవో హైదరవల్లీ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి, ఎంపీపీ జనార్దన్‌రెడ్డి, జడ్పీటీసీ రమణ, డైరెక్టర్ ఆంజనేయులు, సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకట సుబ్బారెడ్డి, డాక్టర్లు విజయ్‌కుమార్, వినోద్‌కుమార్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, సర్పంచులు మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.






# అరాచక పాలనపై ఐక్యపోరాటం

### – మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి

**రాయచోటి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**

వైకాపా అరాచక పాలన అంతమయ్యే వరకు అందరూ కలిసి కట్టుగా పోరాడదామని రాయచోటి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాయచోటి పట్టణం బోస్ నగర్‌లోని తెదేపా కార్యాలయం ఆవరణలో శనివారం తెదేపా శ్రేణులు చేపట్టిన రిలే నిరాహారదీక్ష 18వ రోజుకు చేరుకుంది. ఈ రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని ఉద్దేశించి రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం తెదేపా అధినేత చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడంతో తెదేపా మరింత బలం పెరిగిందని ఆయనకు మద్దతుగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారన్నారు. రాష్ట్రంలో వైసీపీ పాలన ఏవిదంగా సాగుతుందో ప్రజలు గమనిస్తున్నారని అరాచక పాలనకు ముగింపు పలికే రోజులు దగ్గరపడ్డాయని పేర్కొన్నారు. ఈ నిరాహార దీక్షలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, సంబేపల్లి మండలం మాజీ జడ్పీటీసీ సభ్యుడు నరసారెడ్డి, రామకృష్ణగౌడ్, సహదేవరెడ్డి, సుబ్బరాజు, శివారెడ్డి, రమణారెడ్డి, దర్బార్, బాలాంజనేయులు, రెడ్డయ్య, తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ వందేళ్ల చరిత్రలో రూ.100కోట్ల అభివృద్ధి పనులు

## చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు పురపాలక సంఘం ఏర్పడి వందేళ్ల చరిత్రలో 100 కోట్ల అభివృద్ధి పనులు వేగవంతంగా చేసిన ఘనత చైర్పర్సన్ భీముడుపల్లి లక్ష్మీదేవి నాగరాజు ఆధ్వర్యంలోని పాలకమండలికే దక్కిందని చెప్పడం తనకెంతో గర్వంగా ఉందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో చైర్పర్సన్ భీముడుపల్లి లక్ష్మీదేవి నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ సాధారణ సమావేశం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకమండలి పాలనలో జరిగిన అభివృద్ధి పై సీనియర్ కౌన్సిలర్ల అనుభవాలను కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లకు వివరించాలని 30వ వార్డు కౌన్సిలర్ పిట్ట బాలాజీ మంచి చర్చకు తెర రేపారని అభినందించారు. తాను కూడా గత పాలకమండలిలో పనిచేశానని ప్రతి సంవత్సరానికి ఒక కౌన్సిలర్ కు 50,000, ఒక లక్ష రూపాయలు అభివృద్ధి పనులకు కేటాయించేవారున్నారు. కానీ వందేళ్ల పురపాలక సంఘ చరిత్రలో చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు ఆధ్వర్యంలోని పాలకమండలిలో 100 కోట్ల అభివృద్ధి పనులు చేయడం తనకి ఎంతో గర్వంగా ఉందని పేర్కొన్నారు. పట్టణంలో ఏ ప్రాంతంలోనైనా మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ముందుకు వస్తే 6 నెలలలోనే పనులు చేపడతామని ధైర్యంగా చెప్పగలుగుతున్నారంటే ఈ పాలక మండలపై తన కున్న నమ్మకమేనన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క కౌన్సిలర్ పాల్గొని ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నెల వ్యవధిలోనే రాష్ట్రంలోని ఐదు కోట్ల మందికి రోగ నిర్ధారణ పరీక్షలు జరిపి అవసరమైన వారికి ఉచిత




చికిత్స అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు ఇలాంటి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వైసిపి శ్రేణులు పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**అభివృద్ధి పనులు వేగవంతం చేయడమే ప్రధాన లక్ష్యం**

**వైస్ చైర్మన్ బంగారు రెడ్డి**

ప్రొద్దుటూరు పురపాలక సంఘ పరిధిలో గత రెండున్నర ఏళ్ల వైసిపి పాలకమండలి పాలనలో అభివృద్ధి పనులు వేగవంతం చేసేందుకే ఇస్తున్నామని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బంగారు రెడ్డి తెలిపారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో కొద్దిమందికి మాత్రమే కాంట్రాక్టు పనులు దక్కుతున్నాయన్న ప్రచారాన్ని ఆయన తప్పు పట్టారు. ప్రతి వార్డులో అభివృద్ధి పనులపై కౌన్సిలర్ తో చర్చించి కాంట్రాక్టర్లు పనిచేస్తున్నారని తెలిపారు. ఏ కాంట్రాక్టర్ పాల్గొనని అభివృద్ధి పనులకు తాను మరియు తమ కౌన్సిలర్లు చొరవ చూపి కాంట్రాక్టర్ తో చర్చించి అభివృద్ధి పనులు వేగవంతంగా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 41 వార్డులకు సంబంధించి అభివృద్ధి పనులు చేస్తున్న కాంట్రాక్టర్ల పేర్లను ఆయన వివరించారు.

సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు కమిషనర్ రమణయ్య మున్సిపల్ ఇంజనీర్ సాయి కృష్ణ డి ఈలు దస్తగిరి వెంకటరమణ ప్రభాకర్ ఏఈలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న భవనాలకు హైకోర్టు స్టేతో ఆగిన పనులు

గుర్రంకొండ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



గుర్రంకొండ తాళెంవీధిలో అంగన్ వాడీ సెంటర్‌కోసం నిర్మిస్తున్న భవన నిర్మాణాలను అడ్డుకోవడమే ప్రధాన ఎజెండాగా గ్రామకంఠంలో నిర్మిస్తున్న భవనానికి ప్రైవేటు వ్యక్తులు తెచ్చిన హైకోర్టు స్టేతో పనులు ఆగిపోయాయని, అంగన్‌వాడీ పిల్లల తల్లిదండ్రులు నిరసన అనంతరం శనివారం తహశీల్దార్ ఖజాబికి ఫిర్యాధు చేశారు. సుమారు ఏడాది కాలంగా తాళెం వీధిలో నిర్మిస్తున్న సర్వే నెంబర్ 277లో విస్తీర్ణం 0.05 సెంట్లు భూమిలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. మనుపటి తహశీల్దార్ అనుమతులు ఇచ్చినా గుర్రంకొండకు చెందిన యూసుఫ్ భార్య పర్వీన్ పేరుతో హైకోర్టులో స్టే తెచ్చి భవన నిర్మాణాలను అడ్డుకొంటు న్నట్లు తెలిపారు. వీర ఇరువురూ టీచర్లే అయితే ప్రభుత్వ పక్కాగా వున్నా తమ పలుకుబడితో కొత్త డాక్యుమెంట్లు సృష్టించి వాటిని తీసుకొనిపోయి హైకోర్టులో వేసి నిలుపుదల చేశారని స్థానికులు తహశిల్ధార్ కు మొరపెట్టుకొన్నారు. గ్రామకంఠముతో పాటు గ్రామనత్తములో ఈ సర్వే నెంబరు వున్నట్లు రెవెన్యూ అధికారులు సర్టిఫికెట్‌లు కూడా ఇచ్చారు. ప్రస్తుతం అంగన్‌వాడీ భవనం లేదు. స్థానిక వైసిపి నాయకుల పట్టుదలతో ప్రభుత్వం తరపున భవన నిర్మాణం మంజూరు కావడంతో ఈ సర్వే నెంబర్‌లో నిర్మించడం చేపట్టారు. ప్రస్తుతం మోల్డింగ్ స్టేజి కూడా అయిపోయింది. అలాంటి భవనానికి అడ్డంకులు సృష్టిస్తు న్నట్లు స్థానికులు తెలిపారు. రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకుంటే తాము కూడా హైకోర్టునే ఆశ్రయిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి ముక్తియార్ అలీఖాన్, మండల ఆర్‌బికె డైరెక్టర్ మురాషావలి, గౌస్‌భాషా, కాలనీ వాసులు ఫకృద్దీన్, ఇర్షాధ్, తోటా గణేష్, రమేష్, సైదు, ఇర్ఫాన్, ఇమ్రాన్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు వేగవంతం చేయాలి

కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా గత నెల నుంచి విపరీతంగా విష జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించే విధంగా కృషి చేయాలని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డీఎంహెచ్‌వో నాగరాజుకు వినతిపత్రం సమర్పించారు. జిల్లాలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులు వైద్యాన్ని వ్యాపారంగా మలుచుకొని టెస్టుల పేరుతో ప్రజల దగ్గర నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసుకుంటున్నారని వాపోయారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు నాణ్యమైన వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసు పత్రులలో టైఫాయిడ్, మలేరియా, డెంగీ వంటి జ్వరాలకు సంబంధించిన మెడిసిన్‌ను అందించే విధంగా అధికారులు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా నాయకులు ఓబయ్య పాల్గొన్నారు.

## హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



విద్యార్థి భవ్యశ్రీ మృతికి కారకులైన నలుగురు హంతకులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కన్నెలూరు శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం వేణుగోపాలపురానికి చెందిన ఇంటర్ చదువుతున్న భవ్యశ్రీని అత్యంత పాశవికంగా చంపేసి బావిలో పడేసిన నింధితులను కఠినంగా శిక్షించాలని డిమాం డ్ చేశారు. ఇటువంటి అమానవీయ ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఒరుగంటి నాగేంద్రబాబు, జిల్లా నాయకులు వెంకటేష్, శివ ప్రసాద్, నగర నాయకులు సాయి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద వశాత్తు యువకుడు మృతి

దువ్వూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



మండలంలోని భీమునిపాడు వంకలో ప్రమాదవశాత్తు ఏసురత్నం(27) అనే యువకుడు నీటిలో పడి మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. చాపాడు మండలం వి.రాజుపాలెం చెందిన ఏసుర్నతం ఆటో నడుపుకుంటూ గుడిపాడుమీదుగా భీమునిపాడుకు వెళ్లాడు. అక్కడ వంక వద్ద బహిర్భూమికి వెళ్లి వంకలో దిగాడు. దీంతో నీటిలో పడి మృతి చెందాడు. సంఘటనా స్థలాన్ని దువ్వూరు పోలీసులు పరిశీలించారు. ఏసురత్నం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## జాతీయ రక్తదాన దినోత్సవం పోస్టర్లు విడుదల

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



అక్టోబరు 1వ తేదీ నేషనల్ వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే సందర్భంగా రక్తదాన పోస్టర్లు ఎం.ఎం. హాస్పిటల్ ఛైర్మన్ ఎస్.మహ బూబ్‌పీర్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు కొండా సుబ్బయ్య గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణదానమని కావునా విద్యార్థి దశ నుంచే రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సీనియర్ సభ్యులు అబ్దుల్ రాయల్ కరీముల్లా, బీసీ నాయకులు నాదెళ్ల దస్తగిరి పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి సంపూర్ణ ఆరోగ్యం

### ఎమ్మెల్యే రాచమల్లు

రాజుపాళెం, సెప్టెంబర్30, ప్రభాతవార్త.



రాష్ట్రంలో ప్రతికుటుంబంనకు సంపూర్ణ ఆరోగ్యం అందించుటకు మన ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష గొప్ప కార్యక్రమం అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్నారు. ఈఆలోచనన చేసిన జగనన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి కుటుంబం తన కుటుంబంగా భావించి ఆఇంటిలోని ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి ఆలోచించే ముఖ్యమంత్రి దేశంలో ఎవరన్నా ఉన్నారా అంటే అది కేవలం ఒక జగనన్నే అని ఆయన అన్నారు. మండల పరిధిలోని అర్కట వేముల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను ఎమ్మెల్యే రాచమల్లు ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యురాలు అంజనీకుమారి, ఎంపిటిసి సభ్యులు శివ నాగిరెడ్డి, వైసిపి నాయకులు రమణారెడ్డి, మండల వైకాపా నాయకులు రాజా రామ్మోహన్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రంగారెడ్డి, మధుసూధన్‌రెడ్డి, వెంకటరెడ్డి, ప్రత్యేక అధికారి రాఘవేంద్రకుమార్, తాసిల్దార్ ఇందిరరాణి, ఎంపిడిఓ వెంకటరెడ్డి, డాక్టర్లు నిఖిల, మంజుల, నిరంజన్, నజీర్‌బాష, లక్ష్మీప్రియ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమానికి వైద్యం చేయించుకొనుటకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

## పార్టీ అభివృద్ధికి కృషిచేస్తా

### రాజారామ్మోహన్‌రెడ్డి

రాజుపాళెం, సెప్టెంబర్30, ప్రభాతవార్త

మండల వైకాపా కన్వీనర్‌గా గుద్దేటి రాజారామ్మోహన్‌రెడ్డిని అధికారికంగా ప్రకటిం చిన పార్టీ ముఖ్యనేతలకు దీనికి తోడ్పడి ప్రతిపాదించిన నియోజకవర్గం నాయ కులు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాదరెడ్డికి సహరించిన నాతోటి మండలంలోని వైకాపా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భగా రాజారామ్మోన్‌రెడ్డి మాట్లాడుతూ పార్టి నాపైన ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి పార్టి అభివృద్దికి తన వంతు కృషితో పాటు పడతానని తెలిపారు. పలువురు వైకాపా నయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## వ్యవసాయం అభివృద్ధి చెందితేనే దేశం ముందడుగు

రాజుపాళెం, సెప్టెంబర్30, ప్రభాతవార్త



దేశంలో వ్యసాయం అభివృద్ది చెందితేనే దేశం ముందడుగులో ఉంటుందని రాష్ట్ర ఉద్యానమండలి సలహాదారుడు సంబటూరు ప్రసాదరెడ్డి అన్నారు. మన జగనన్న ప్రభుత్వం వ్యవసాయంనకు పెద్ద పీట వేసిందని సచివాలయవ్యవస్థలో గ్రామలలో రైతు భరోసా కేంద్రాలను ఎర్పాటు చేసి రైతులకు విత్తనాలు ఎరువులు, పురుగుమందులు అందుబాటులోకి తీసుకురావటంతోపాటు గిట్టుబాటు ధరలు, భీమా వంటి సౌకర్యాలను కల్పిస్తున్నారని దీనిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. రాజుపాళెం గ్రామంలో శనివారం సంబటూరు ప్రసాదరెడ్డి పంటలను పరిశీలించి రైతు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాజోలి ప్రాజెక్టు నిర్మాణం గురించి, దాంతో కలిగే లాభాలు గురించి రైతులు ఆయనతో మాట్లాడారు. సచివాలయాలలో రైతు భరోసా కేంద్రాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఏఓ శివరామ క్రిష్ణారెడ్డితో, వ్యవసాయ అసిస్టంట్లో మాట్లాడి ఎక్కడ రైతులకు సమస్యలు తలెత్త కుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ రాజా రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## బద్వేల్ పట్టణ వైసిపి అధ్యక్షునిగా సుందరంరెడ్డి

బద్వేల్ సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

బద్వేల్ నియోజకవర్గ వైసీపీ మండల అధ్యక్షులు నియామకం జరిగింది. బద్వేల్ పట్టణ అధ్యక్షునిగా సుందర్రామిరెడ్డిని నియమించారు. నియోజకవర్గంలోని ఏడు మండలాలకు అధ్యక్షులు నియామకం జరిగింది. వీరిలో బద్వేల్ మండలం అధ్యక్షునిగా మల్లేశ్వర్ రెడ్డి, గోపవరం మండల అధ్యక్షునిగా మల్లికార్జున రెడ్డి, అట్లూరు మండల అధ్యక్షునిగా ప్రభాకర్ రెడ్డి, బి కోడూరు మండల అధ్యక్షునీ గా రామకృష్ణారెడ్డి, పోరుమామిళ్ల మండల అధ్యక్షునిగా సీఎం భాష, కాశి నాయన మండల అధ్యక్షునిగా విశ్వనాధ్ రెడ్డి, కలసపాడు మండల అధ్యక్షునిగా సగిలి సుదర్శన్ లను నియమించారు. ఎన్నికల దగ్గర పడుతున్నంతో మండలాల్లో పార్టీ బలోపేతానికి అధ్యక్షులు కృషి చేయాలని పార్టీ ఆదేశించినట్లు పట్టణ అధ్యక్షులుగా నియమితులైన సుందర్ రామిరెడ్డి తెలిపారు. సుందర్ రాంరెడ్డి గతంలో సింగల్ విండో అధ్యక్షునిగా పనిచేసే నేడు సివిల్ సప్లై డైరెక్ట్ గా పనిచేస్తున్న నేపథ్యంలో పార్టీ నాపై నమ్మకంతో అధ్యక్షునిగా నియమించినందుకు పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి బలోపేతానికి పాటుపడతామని సుందర్ రామిరెడ్డి తెలిపారు.

## బలిజలను స్వార్ధ రాజకీయాలకు వాడుకోవద్దు

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



బలిజ, కాపు కులస్థులను తెదేపా స్వార్ధ రాజకీయాలకు వాడుకోవాలని చూడడం సరికాదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కడప నగర క్లస్టర్-4 అధ్యక్షుడు బలిజ సంఘం నాయకుడు తోట కృష్ణాంజనేయులు పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో పక్కా ఆధారాలతో దొరికిన టీడీపీ అధినేత చంద్రబాబుకు మద్దతుగా కడప నగరానికి చెందిన టీడీపీ నాయకులు బలిజ/కాపు సంఘం పేరు చెబుతూ జన సమీకరణ యత్నం చేయడం సరికాదన్నారు. కుల సంఘం పెద్దలను, ప్రతినిధులు, కులస్థులను సంఘ అభివృద్ధికి ఉపయోగించుకోవాలే తప్ప స్వార్ధ రాజకీయాల కోసం కాదని ఆయన విమర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కె.సురేష్‌బాబు, ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా నాయకత్వంలో కాపు, బలిజలకు మంచి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

## బాబు అక్రమ అరెస్టుపై ప్రజలకు వివరిస్తున్న ప్రవీణ్

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



"బాబుతో నేను" అంటూ టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై ప్రొద్దుటూరు టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. శనివారం పట్టణంలోని 36వ వార్డులో ఇంటింటికీ తిరుగుతూ చంద్రబాబు అవినీతి చేశాడంటూ ఆధారాలు లేకుండా తప్పుడు కేసులు బనాయించి అక్రమంగా అరెస్టు చేసిన వైనాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమా బాలయ్య, సోమా తిరుమలనాథ్, సోమా తిరుమలయ్య, సోమా పెద్ద తిరు మలయ్య , సారధి, బాలాజీ, బాషా, ముని కృష్ణ, ఆచార్ల కాలనీ ప్రతాపరెడ్డి , 38 వార్డ్ ఇట్టే సునీల్ కుమార్, పాణ్యం సుబ్బారాయుడు, గోదిన రాఘవేంద్ర, భోగాల మధుబాబు, నాగ సుబ్బారాయుడు, పెన్నా నగర్ మజీద్, గోపవరం గగ్గుటూరి గౌస్ మొహిద్దిన్, భగత్ సింగ్ కాలనీ పట్నం మా భాష, పగిడాల మహేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో వక్తృత్వపు పోటీలు

ప్రొద్దుటూరుఅర్బన్ సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



రెండవ వార్డ్ లోని మున్సిపల్ హైస్కూల్ నందు 7, 8, 9, 10 చదువు తున్న పిల్లలకి శనివారం ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు వక్తృత్వపు పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 7,8 తరగతి పిల్లల విభాగంలో మొదటి ,ద్వితీయ,తృతీయ మరియు 9,10 తరగతి పిల్లల విభాగంలో పోటీలో గెలిచిన వారికి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.అలాగే పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్వీల్ క్లబ్ ప్రెసిడెంట్ సరస్వతి రెడ్డి ,సెక్రటరీ ఉషారాణి, ట్రెజరర్ అనురాధ,తనూజ, కళ్యాణి, సుజన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలకి ఇచ్చిన బహుమతులని ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు అయిన దత్తాపురం సునంద స్పాన్సర్ చేశారు.

## ప్రతి ఒక్కరి ఆరోగ్య సంరక్షణే జగనన్న ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆరోగ్యం సంరక్షించడమే ధ్యేయంగా రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమాన్ని ప్రారంభించిందని ఎమ్మె ల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక నాలుగవ వార్డులోని వైఎంఆర్ కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ నందు మొదటిరోజు ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా అక్కడికి వచ్చిన ప్రజలను పలకరించి శిబిరంలో అందించే వైద్య సేవల వివరాలను వైద్య బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి అందుబాటులో ఉన్న రోగ నిర్ధారణ పరీక్షలు, మందుల వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు విలేకరులతో మాట్లా డుతూ రాష్ట్రంలో ప్రజలందరు ఆరోగ్యవంతులుగా వుండాలన్న ధ్యే యం తోనే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. రాష్ట్రం లోని ఐదు కోట్ల మంది ప్రజలకు ఒక నెల గడువులోగా రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి నిష్ణాతులైన వైద్యులచే చికిత్స అందించి ఆరోగ్యాన్ని సంరక్షించడమే జగనన్న ధ్యేయమన్నారు. కార్యక్రమంలో పద్మశాలీ కార్పోరేషన్ ఛైర్మన్ జింకా విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ పివి రమణయ్య, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, ద్వార్శల భారతి, వైసిపి నాయకులు గోనా ప్రభాకర్ రెడ్డి, కృష్ణార్జున రెడ్డి, నాయకులు, అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎందుకీ అరెస్టు, చంద్రబాబు నాయుడు చేసిన తప్పేంటి?

సిద్ధవటం సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



మండల పరిధిలోని మాధవరం మేజర్ గ్రామపంచాయతీలోని శీతల గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి 101 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నామని తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలపడమైనది ఈ కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గంట నరహరి పర్సనల్ సెక్రెటరీ, రవి, వాణిజ్య రాష్ట్రకార్యదర్శి, గంజి సుబ్బరాయుడు,, పార్లమెంట్ బీసీ అధికార ప్రతినిధి శివ మూడవ వార్డు అధికార ప్రతినిధి ఓబులేసు పాల్గొన్నారు విలేకరులతో గంజి సుబ్బరాయుడు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడుపై వైకాపా ప్రభు త్వం అక్రమంగా కేసు బలాయించిందని ఎందుకు ఈ అరెస్ట్ చంద్రబాబు నాయుడు చేసిన తప్పేంటి అని శీతల గంగమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి101 టెంకాయలు కొట్టి ముక్కులు తీర్చుకున్నామని చంద్రబాబు నాయుడు అమ్మవారి ఆశీస్సులతో కడిగిన ఆణిముత్యంగా బయటికి వస్తారని తెలియజేశారు సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు అనంతరం బాబుతో నేను కరపత్రాలు పంపిణీ చేశారు

## చంద్రబాబును తక్షణం విడుదల చేయాలి

రామాపురం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలని క్లస్టర్ ఇన్‌ఛార్జి రామకృష్ణగౌడ్ డిమాండ్ చేశారు. రాయచోటి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి రమేష్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం రాత్రి మండలంలోని గోపగుడిపల్లె, గువ్వల చెరువు, కసిరెడ్డిగారిపల్లె, నీలకంఠారావుపేట, రాచపల్లి, హసనాపురం, చిట్లూరు తదితర గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యక్తి అరెస్ట్



కడప క్రైం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:

మహిళ ఫేస్ బుక్‌లో పెట్టిన పోస్టులకు అన్నమయ్య జిల్లా, ములకల చెరువు మండలానికి చెందిన తోట రవిచంద్ర అనే వ్యక్తి అసభ్యకరమైన కామెంట్లు పెట్టడంతో కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ పర్యవేక్షణలో చిన్నచౌకు సీఐ తమ సిబ్బందితో అరెస్టు చేశారు. మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రవిచంద్రను అరెస్టు చేసినట్లు తెలిపారు. మహిళలతో ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినా, సామాజిక మాధ్యమాల్లో మహిళలను అవమాన పరిచాలనే ఉద్దేశంతో కామెంట్లు చేసే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసులు హెచ్చరించారు.

## 19వ రోజుకు చేరిన టిడిపి నిరాహారదీక్షలు

మైదుకూరు సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా సాగుతున్న నిరాహార దీక్ష శనివారం నాటికి 18వ రోజుకు చేరుకున్నాయి, మైదుకూరు టిడిపి ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మైదుకూరు పట్టణం పొద్దుటూరు రోడ్డులోని 15వ వార్డు కౌన్సిలర్ రాధాకృష్ణ ఇంటి పరిసర ప్రాంతంలో దీక్ష శిబిరం ఏర్పాటు చేశారు, సైకో పోవాలి సైకిల్ రావాలి అని, సిఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు, అనంతరం కౌన్సిలర్ నాగేశ్వరి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు వస్తున్న జనాధరణను చూసి 2024లో వచ్చే ఎన్నికల్లో ఓడిపోతామనే భయం తో జగన్ ఇలా అక్రమ అరెస్టులు చేపిస్తున్నాడని అధికారులను అడ్డపెట్టు కుని మళ్ళీ అధికారంలోకి రావాలని చూస్తున్నాడని ఇది ప్రజలు ప్రతి ఒక్కరు గమనిస్తున్నారని అన్నారు, 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీ తో తెలుగుదేశం ప్రభుత్వం గెలవబోతుందని అన్నారు, ఈ దీక్ష శిబిరంలో శనివారం కౌన్సిలర్లు నాగేశ్వరి, దనపాల భారతి, యాపరాల సునీత, సులోచన, సుబ్బ రత్నాలు, రాధాకృష్ణ, సర్పంచులు గుత్తి మల్లేశ్వరి, చిలమల లక్ష్మీదేవి, నారాయణ, జయభరత్ రెడ్డి, వెంకట సుబ్బయ్య, భాస్కర్ రెడ్డి, మౌలాలి, రహ్మతుల్ల, రాష్ట్ర బీసీ నాయకులు తాటి శీను పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ

ఖాజీపేట సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కొత్తపేట సెక్టార్ అంగన్వాడి స్కూల్ నందు ర్యాలీ నిర్వహించారు. సూపర్వై జర్ జహారాభి మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారికి, పెళ్లి చేసిన పురోహితులకు, తల్లిదండ్రులకు రెండేళ్ల జైలు శిక్ష,లక్ష రూపాయల జరిమానా ఉంటుందని బాల్య వివాహం ఏ రూపంలో జరిగిన సహించేది లేదని ఆమె అన్నారు. అంగన్వాడి టీచర్ గంగావతి మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 ఏళ్లు నిండే వరకు వివాహం చేయడం చట్ట రీత్యా నేరమని బాల్య విహాలకు పాల్పడితే పోక్సో చట్టం అమలు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ఎవరైనా బాల్య వివాహాలకు పాల్పడితే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో కొత్తపేట సెక్టార్ సూపర్వైజర్ జహారాభి, అంగన్వాడి టీచర్ గంగావతి, టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు

## జగనన్న ఆరగ్యో సురక్ష ఒక వరం

బ్రహ్మంగారిమఠం సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం జగనన్న ఆరోగ్య సురక్ష ఒక వరమని జడ్పిటిసి రామగోవిందరెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం పూండ్ల చెన్నుపల్లె గ్రామంలో, ఇరువురు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా రక్తపోటు మధుమేహ పరీక్షలు చేయించుకోవచ్చని గ్రామాల్లో ఎప్పటినుంచో ఉన్న దీర్ఘకాల వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోనున్నట్లు వారు తెలిపారు. ఇలాంటి మహత్తర కార్యక్రమాలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. పేద, దిగువ, మధ్యతరగతి ప్రజలకు వరం లాంటిదని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆరోగ్య సిబ్బందిని వారి సేవలను ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా తగు పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంగముని రెడ్డి, తహసిల్దారు సువర్ణాదేవి, వైద్యాధికారులు చెన్నకేశవరావు, డాక్టర్ ఝాన్సీ, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు స్థానిక ప్రజలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు డి. అగ్రహారం, కొత్తచెరువు గ్రామాల్లో విద్యుత్‌కు అంతరాయం

బ్రహ్మంగారిమఠం సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

మండల పరిధిలో వున్న డి. అగ్రహారం, కొత్తచెరువు సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో అక్టోబరు 1వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంట వరకు విద్యుత్ అంతరాయం కలగనున్నట్లు బద్వేల్ ఏడిఈ కుళ్లాయప్ప, బ్రహ్మంగారిమఠం విద్యుత్ ఏఈ రవిశంకర్ ఓ ప్రక టనలో తెలిపారు. నాణ్యమైన విద్యుత్తును గ్రామీణ ప్రాంత రైతులకు అందిం చడానికి 33 కె.వి. కి సంబంధించిన టవర్ పనులు చేపట్టనున్న కారణంగా సుమారు నాలుగు గంటల పాటు విద్యుత్ అంతరాయం ఏర్పడ టం జరుగుతుందని విద్యుత్ ఏడీఈ.కుల్లాయప్ప, ఏ.ఈ. రవిశంకర్లు తెలిపారు. ఈ అంతరాయాన్ని విద్యుత్ లబ్ధిదారులు గమనించగలరు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం

### ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి

మైదుకూరు సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా తీసుకున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం మైదుకూరు బద్వేలు రోడ్డులోని లిగోరి స్కూల్లో ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి ప్రారంభించారు. అనంతరము ఆయన బి.పి.రక్త పరీక్షలు చేయించుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విశేష స్పందన కనిపిస్తుందని అన్నారు. సెప్టెంబర్ 30వ తేదీ నుండి అక్టోబర్ 31వ తేదీ వరకు అవసరమైతే నవంబర్ 10వ తేదీ వరకు ఈ కార్యక్రమం పొడగించడానికి అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా వాలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటికి వెళ్లి ఆ ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరిని పరీక్షించి అవసరమైతే రక్త పరీక్ష,బీపీ, షుగర్ టెస్టులే కాకుండా సమస్య పెద్దదైతే వారిని జగనన్న సురక్ష హెల్త్ క్యాంపుకు రెఫర్ చేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ పరిధి 5 సచివాలయాల పరిధిలోని 10 వార్డులలో నుండి వచ్చిన పేషంట్లను పరీక్ష చేయడం జరిగిందన్నారు. ఆరోగ్య శిబిరం నందు 130 రకాల మందులు పేషెంట్లకు అందుబాటులో ఉంచడం జరిగిందని ఏ పేషెంట్ కు అవసరమైన మందులు ఆ పేషెంట్ కి ఇచ్చేందుకు డాక్టర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వై రంగస్వామి, పట్టణ అధ్యక్షుడు కేపి లింగన్న, చాపల షరీఫ్, రఘురామయ్య, తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు గుండె వైద్యంపై అవగాహన సదస్సు

ప్రొద్దుటూరుఅర్బన్ సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

నేడు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు వరల్డ్ హార్ట్ డే సందర్భంగా "గుండె సమస్యలు - జాగ్రత్తలు - పరిష్కారాలు" అనే అంశంపై స్థానిక ప్రొద్దుటూరు శివాలయం ప్రక్కనగల నందినిక్లాత్ మార్కెట్లో ఉన్న జనవిజ్ఞాన వేదిక ఆఫీస్ నందు సెమినార్ ఉంటుందని జెవివి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ వివి శివారెడ్డి, సునీత తెలిపారు. ఈ సెమినార్లో ముఖ్య అతిథిగా ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి పాల్గొంటున్నారు. గుండె ఆరోగ్యం, సమస్యలపై సందేహాలను నివృత్తి చేస్తారు.కావున ఈ సెమినార్ ను పట్టణంలోని ప్రజలు, విద్యార్థులు, మహిళలు, మేధావులు అందరు పాల్గొనవలసినదిగా వారు కోరారు.

### మండల కన్వీనర్‌గా ప్రభాకర్‌రెడ్డి

అట్లూరు ప్రభాతవార్త సెప్టెంబర్ 30 : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అట్లూరు మండల కన్వీనర్‌గా ముడమల ప్రభాకర్‌రెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఎంపిక చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

**పాసుపోర్టు పోయినది**

కొరివి శారద భర్త వెంకటరమణ, అడ్రస్ : 1/2, నల్లగుట్టపల్లె, రామాపురం మం॥ అన్నమయ్య జిల్లా ఏపీ., రామాపురం నుండి గువ్వల చెరువుకు ఆటోలో ప్రయాణిస్తుండగా నా పాస్ పోర్టు పోయినది. పాస్‌పోర్టు నెంబరు W 4680633 దొరికిన వారు ఈ క్రింది నెంబరుకు 8790600975 తెలుపగలరు.

# అర్హులందరికీ ఇళ్ల పట్టాలు

**కలికిరి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు అందించడం జరుగుతుందని ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం పత్తేగడ పంచాయతీలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ ఛైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి చొరవతో పేద ప్రజల కోసం పట్టాలు అందించేందుకు సిద్ధం చేసిన లేఅవుట్‌ను సందర్శించి అర్హులైన 300 మందికి ఇళ్ల పట్టాలను పట్టాతో పాటు ఓ పట్టు చీరను మహిళలకు ఎంపీ, ఎమ్మెల్యే, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ ఛైర్మన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టాలు మంజూరు చేస్తామని ఎంపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భాగ్యలత, ఎంపీడీవో గంగయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వేణుగోపాల్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ఛార్జి ఏఈ చక్రపాణి, హౌసింగ్ ఇన్‌ఛార్జి వెంకటేష్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షకు క్యూ కట్టిన రోగులు

**తంబళ్లపల్లె, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. రోగులు క్యూ కట్టారు. శనివారం ఉదయం బాలిరెడ్డిగారిపల్లె హైస్కూల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని స్పెషల్ ఆఫీసర్ సందప్ప, సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి 160 మంది ఇండెంట్ అంచనాలకు మించి రోగులు తరలిరావడంతో వైద్య సిబ్బంది ఉక్కిరిబిక్కిరి కాగా అధికారులు రోగుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించారు. వైద్య శిబిరం కోసువారిపల్లె మెడికల్ ఆఫీసర్ అనుపమతో పాటు ప్రముఖ వైద్య నిపుణులు రోగులకు పలు రకాల పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత ఆపరేషన్లు ఏర్పాటుకు సిద్ధం చేశారు.జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ ఉషశ్రీ వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్య సిబ్బంది, అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ సందప్ప, ఎంపీడీవో సురేంద్రనాథ్, ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ కోటిరెడ్డిలు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మారుమూల గ్రామాలలోని వందలాది మంది రోగులు చికిత్సలు పొందడం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిల కృషి ఫలితమే అని కొనియాడారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార వంటకాల స్టాల్ అందరినీ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు రంజిత్, నరసింహులు, కోసువారిపల్లి పీహెచ్‌సీ సీహెచ్‌ఓ సుమతి, ఎంఈవో త్యాగరాజు, ఏపీవో అంజనప్ప, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సునంద, మండల వైకాపా అధ్యక్షుడు చౌడేశ్వర, సింగల్ విండో మాజీ డైరెక్టర్ నరేందర్‌రెడ్డి, మండలంలోని ఏఎన్‌ఎంలు, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

# తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రక్షాళన చేస్తా

## – మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్య

**తంబళ్లపల్లె, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, ఆసుపత్రి కమిటీ సభ్యుల సహకారంతో ప్రక్షాళన చేసి ప్రతి నిరుపేదకు సకాలంలో వైద్య సేవలు అందిస్తానని మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్య ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన అన్నమయ్య జిల్లా కలెక్టర్, డీడీహెచ్‌ఓ ఆదేశాల మేరకు తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు. గర్భిణీలు, బాలింతలు సకాలంలో వైద్య పరీక్షలు, అత్యవసర కేసులు, ఆపరేషన్లు, కు.ని ఆపరేషన్లపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామన్నారు. ప్రతి నిరుపేద ప్రైవేటు వైద్యానికి స్వస్తి చెప్పి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు పొంది సంపూర్ణ ఆరోగ్యం పొందాలా అవగాహన కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయనను సహచర డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఆసుపత్రి కమిటీ మెంబర్లు సాదర స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# దివ్యాంగునిపై కొడవలితో దాడి

**మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :**

కుటుంబ గొడవల్లో భాగంగా ఆవేశానికి గుర భార్య కొడవలితో భర్తపై దాడి చేసి గాయపరిచింది. మదనపల్లె మండలం పెంచుపాడు పంచాయితీ కట్టుబావి గొల్లపల్లెకు చెందిన పి.వెంకటరమణ(44) దివ్యాంగుడు. ఇతను చిల్లర దుకాణ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే భార్యమంగమ్మ ఇతను మధ్య కుటుంబ గొడవలు జరుగుతున్నాయి. శనివారం తాళిబొట్టు విషయంపై గొడవ జరిగింది. దీంతో ఆవేశానికి గురైన మంగమ్మ కొడవలితో భర్తపై దాడిచేసి గాయపరిచింది. గాయపడిన అతన్ని 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా పోలీసులు తెలిపారు.

# మోత మోగిస్తాం - బాబును బయటకు తెస్తాం

**రైల్వేకోడూరు రూరల్ , సెప్టెంబరు 30 ప్రభాతవార్త**



మోత మోగిస్తాం... నారా చంద్రబాబునాయుడును బయటకు తెస్తాం అంటూ రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ యువ నాయకులు పంతగాని నరసింహప్రసాద్ అన్నారు. శనివారం రైల్వేకోడూరు మండలంలోని రాఘవరాజపురం గ్రామంలో మోత మోగిస్తాం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.న ఈ సందర్భంగా ప్లేటు, గరిటతో గంటపాటు వినూత్న రీతిలో డప్పు కొడుతూ ఆయన ప్రజల్లో మేమకమయ్యారు. రాష్ట్ర తెలుగుదేశంపార్టీ అధిష్టానం తెలుగుదేశం మేరకు మోత మోగిస్తాం కార్యక్రమాన్ని నిర్వహించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినిపించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పంతగాని నరసింహప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో దినేష్‌నాయుడు, నోషన నరసింహులు, కూని చంద్రయ్య, అమర్, చిగురుపాటి శంకర, మందపాటి శంకరయ్యతో పాటు గ్రామంలోని మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# ఎస్ఈబీ పరిధిలో పట్టుబడిన నాటుసారా ధ్వంసం

**పీలేరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:**



అన్నమయ్య జిల్లా ఎస్ఈబీ అడిషినల్ ఎస్పీ డాక్టర్ రాజ్‌కమల్ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా ఎస్ఈబీ ఎన్‌ఫోర్సుమెంటు సూపరింటెండెంట్ శ్రీనివాసులు సమక్షంలో పీలేరు ఎస్ఈబీ స్టేషన్‌లోని 15 సారాయి కేసులలో సీజ్ చేయబడిన 131 లీటర్ల సారాయిని పీలేరులోని ఆరుబయట ప్రాంతాలలో నశింపచేయబడినది. సారాయి విలువ సుమారు రూ.26వేలు, ఈ కార్యక్రమంలో ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్, ఎస్సై లక్ష్మీన రసయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిభా అవార్డులు బహుకరణ

**పీలేరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:**




స్థానిక ఆర్‌కే ఫంక్షన్ హాల్ నందు శనివారం హ్యూమానిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పీలేరు నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ అవార్డులు బహుకరించారు. పదవ తరగతి ఫలితాలలో అత్యుత్త మ ప్రతిభ కనపరిచిన పీలేరు నియోజకవర్గంలోని 7 ఉర్దూ ఉన్నత పాఠశాలలో 30 మంది విద్యార్థులకు మెమొంటో సర్టిఫికేట్లను ఆంధ్రప్రదేశ్ మైనారిటీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ షమీమ్ అస్లాం,సర్పంచి హబీబ్‌బాషా చేతుల మీదుగా అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం శ్రీరాములు, ఎంఈఓ లోకేశ్వరరెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో హ్యూమానిటీ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ అబ్దుల్ ఖదీర్, సభ్యులు ఆయేషా పర్వీన్ హసీనా, బాషాఖాన్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గాంధీ సూత్రాలతో టిడిపి నాయకుల నిరసనలు

**మదనపల్లె, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :**



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసిస్తూ బాబుతో మేము సైతం రిలేనిరాహరదీక్షలో భాగంగా టిడిపి నాయకులు గాంధీ సూత్రాలతో నిరసనలు వ్యక్తం చేశారు. పట్టణ సమీపంలోని అన్నమయ్య సర్కిల్‌లో చేపడుతున్న రిలేనిరాహరదీక్షలు శుక్రవారం 17వ రోజులకు చేరింది. గాంధీ సూత్రాలు చెడువినకు, చెడు మాట్లాడకు, చెడు చూడకు అన్న సూత్రాలు పాటిస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ రాజకీయంగా చంద్రబాబునాయుడును ఎదుర్కోలేకనే కక్షసాధింపుతో అక్రమ అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి రోజులు దగ్గర పడుతున్నాయని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంటులో అవినీతి జరిగిందనేది వైసిపి అసత్య ప్రచారం చేస్తోందన్నారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్ళు కౌన్సిలర్ పచ్చిపాల తులసి, మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మి, రాధ, ఉషారాణి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ భవానిప్రసాద్, నాయకులు నీలకంఠ, మోడెం సిద్దప్ప, చిన్నబాబు, రామక్రిష్ణ, యశ్వీరాజ్, ఎస్.ఎం.రఫి, మేకల రెడ్డిశేఖర్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

**మదనపల్లె, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :**



మదనపల్లె రూరల్ మండలం బసినికొండ-1 గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం శనివారంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్లు స్వాతి, పర్వాన్ సునీతలు, డిఎంహెచ్‌ఓ కార్యాలయం నుండి డాక్టర్ బి.రామాంజుల నాయక్, డాక్టర్ విజ్ఞాన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 302మంది రోగులు హాజరనై పరిక్షలు చేసుకొన్నారు. షుగర్, గుండెజబ్బులు, కీళ్ళనొప్పులు, దయాబిటీస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు పరీక్షలు చేశారు. కంటికి 44మంది చెకప్ చేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్, ఎంపిడిఓ, మండల స్పెషల్ అధికారి లక్ష్మీపతిలు పరిశీలించారు. వీరితో పాటు సర్పంచ్, ఉపసర్పంచ్, కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జనం కోసం జనసేన పాదయాత్ర

**మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :**



జనం కోసం జనసేన పాదయాత్ర చేస్తోందని ఆపార్టీ దక్షణ రాయలకోస్తా సంయుక్త పార్లమెంటరీ సమన్వయకర్త రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ మెంబర్ మైఫోర్స్ మహేష్ 102వ రోజు పాదయాత్ర చేశారు. ఈ పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని డాక్టర్ మైఫోర్స్ మహేస్ పేర్కొన్నారు. పట్టణంలోని అమ్మచెరువుమిట్ట వద్ద పార్టీ నాయకులు గోపాలక్రిష్ణ, రమణల ఆధ్వర్యంలో ఇంటింటా తిరిగారు. ఈ సందర్భంగా కాలనీలోని సమస్యలు తెలుసుకొన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తీసుకొని వెంటనే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో జనేసేన పార్టీకి ఓటేసి గెలిపించాలని దీంతో సుపరిపాలన సాధ్యపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు శంకర్. వీర మహిళలు శోభ, సునిత, యువకులు పాల్గొన్నారు.

# భాష్యం స్కూల్‌లో టాలెంట్‌హబ్ ప్రొగ్రాం

**మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :**

పట్టణంలోని రెడ్డీస్‌కాలనీలో ఉన్న భాష్యం పాఠశాలలో శనివారం టాలెంట్ హబ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జెడ్ఈఓ ఎల్.లక్ష్మణ్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు వారిలోని సృజనాత్మకతను వెలికితీయడమే కోసం బిటిఆర్, బిడ్యుసి, బిబిసి, ఎన్ఐఈ, ఎస్ఎంఎస్ వంటి కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో మంచిదన్నారు. ఈ ప్రోగ్రామ్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేవారు. గెలుపొందిన విద్యార్థులకు జెడ్ఈఓ లక్ష్మణ్, ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ షారీబా, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

# వైసిపి పట్టణ అధ్యక్షులుగా జింకా చలపతి

## రూరల్ అధ్యక్షులుగా దండు కరుణాకర్‌రెడ్డి

**మదనపల్లె, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :**



వైఎస్ఆర్ సిపి పట్టణ అధ్యక్షులుగా మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి నియామకం అయ్యారు. అదే విధంగా రూరల్ మండలం అధ్యక్షులుగా బొమ్మనచెర్వు సర్పంచ్ దండు కరుణాకర్‌రెడ్డి నియామకం అయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తామన్నారు. 2024 ఎన్నికల్లో వైకాపా గెలుపే ప్రధాన లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాల సూచనల మేరకు పనిచేయడం జరుగుతుందన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

**రామసముద్రం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :**

మండలంలోని అరికెల మానేవారిపల్లె పంచాయితీల్లోని సచివాలయం పరిధిలో ప్రాథమిక పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల ఎంపిపి కుసుమకుమారి, సింగిల్‌విండో ఛైర్మెన్ కేశవరెడ్డి జిల్లా ఎక్స్‌క్యూటీవ్ మెంబర్ కొండూరు క్రిష్ణారెడ్డి,వైస్ ఎంపిపి రమణారెడ్డి, మండల కన్వీనర్ నందరెడ్డి, ఎంపిడిఓ నారాయణ స్వామి పాల్గొన్నారు.

# బాటవారిపల్లెలో జగనన్న సురక్ష కార్యక్రమం

**కలకడ, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:**



మండలంలోని కె.బాటవారిపల్లె జడ్పీ హైస్కూల్ నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ శ్రీదేవి రవికుమార్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆంధ్రప్రదేశ్ పేదలందరికి ఆరోగ్య రక్షే లక్ష్యంగా మన సీఎం పేదవారికి మెరుగైన వైద్యం అందించాలని గొప్ప ఉద్దేశ్యంతో ఈజగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అలాగే గర్భవతులకి బాలింతలికి, చిన్న పిల్లలకి , వద్దులకు అవసరమైన చికిత్స అందుతుందని మన రాష్ట్రంలో పదివేల34 విలేజ్ హెల్త్ క్లినిక్ స్థాపించి స్థానికంగానే ప్రతి పేదవాడికి ఆరోగ్యం చూసేందుకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారని అలాగే ఈజగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో హిమోగ్లోబిన్ బీపీ పరీక్షలు బీపీ, షుగర్, యూరిన్, మలేరియా, డెంగ్యూ పరీక్షలు చేస్తున్నారని ఫ్యామిలీ ఫిజీషియన్ ఇద్దరు స్పెషలిస్టులు, కంటి వైద్య పరీక్షలు చేయడానికి కంటి వైద్యులు అలాగే చర్మవ్యాధి నిపుణులు ఉన్నారని సీఎం ప్రవేశపెట్టిన ఈజగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అందరూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని ఎంపీపీ శ్రీదేవి రవికుమార్ కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి రవిచంద్రబాబు, ఎంపీడీఓ పరమేశ్వరరెడ్డి, తహశీల్దారు ప్రదీప్, వెంకటరమనారెడ్డి, కమలాకర్‌రెడ్డి, కిశోర్‌కుమార్‌రెడ్డి, మల్లికార్జునరావు, జవహర్, మోహన్,షబానాబాను, శివాజీ, పవన్‌కుమార్, సచివాలయ సిబ్బంది వలంటీర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి

**మదనపల్లె, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :**



మున్సిపల్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాజంపేట ఎంపి, లోకసభ పక్ష నేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అన్నారు. శనివారం పుంగనూరు రోడ్డులోని ఓ ప్రైవేటు పంక్షన్‌హాలులో మున్సిపల్ పారిశుధ్యకార్మికులకు జగనన్న ఇంటి పట్టాలను ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఆధ్వర్యంలో ఎంపి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్య కార్మికులు చేపడుతున్న పనులు అభినందనీయమన్నారు. వారి సంక్షేమం కోసమే ఇంటి పట్టాలతో పాటు ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.మెడికల్ కళాశాలతో మదనపల్లెకు మహార్ధశ వస్తుందన్నారు. వచ్చే ఏడాది నుంచే కళాశాలలో డాక్టర్ కోర్సులు ప్రారంభం అవుతాయన్నారు. రోడ్లు, తాగునీటికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ పారిశుద్ధ్యకార్మికులకు ఇంటిపట్టాలు ఇవ్వడం తనకు సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో చిత్తూరు ఎంపి రెడ్డప్ప, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, షమీంఅస్లాం, ఆర్డీఓ ఎంఎస్.మురళి, కమీషనర్ ప్రమీల, తహశీల్దార్ మహబూబ్‌చాంద్, వైస్ ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాం, జడ్పిటిసి ఉదయ్‌కుమార్, బాబ్‌జాన్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష పథకంతో ఇంటింటా ఆరోగ్యం

## ఎమ్మెల్యే నవాజ్‌బాషా

**మదనపల్లె, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :**



జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో ఇంటింటా ఆరోగ్యం ఉంటుందని ఎమ్మెల్యే నవాజ్ బాషా తెలిపారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని నీరుగట్టువారిపల్లె మాయాబజార్‌లోని వివేకానంద హైస్కూల్‌లో జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యక్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రవేశపెట్టారన్నారు. ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతోనే ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందించాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాం, కౌన్సిలర్లు ఎస్‌వి.రమణ, బేబివెల్‌కం చంద్రశేఖర్, ఎంవి.రమణ, ఆర్‌వి.శివారెడ్డి, నాయకులు శీలం రమేష్, వెంకటరమణ, సుధాకర్, ఆంజినేయులు, బండి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# వైస్ఆర్‌సిపి మండల కన్వీనర్‌గా నందకిషోర్‌రెడ్డి

**రామసముద్రం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :**



మండల వైస్ఆర్ సిపి కన్వీనర్‌గా నందకిషోర్‌రెడ్డిని నియామకం చేశారు. ఈ సందర్భంగా నందకిషోర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పదవి రావడానికి మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నందకిషోర్‌రెడ్డికి పదవివచ్చిన సందర్భంగా మండల వైసిపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. సింగల్‌విండో అధ్యక్షులు కేవవరెడ్డి, కొండూరు కృష్ణారెడ్డి వైస్ ఎంపిపి రమణారెడ్డి, మినికి సుబ్బారెడ్డి, మండల వైసిపి నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# సీజనల్ వ్యాధులపై జరభద్రం

## డాక్టర్ శ్రీనివాసులు

**పీలేరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:**



సీజినల్ అంటు వ్యాధిగా విస్తరిస్తున్న కళ్లకలక పై నివారణ చర్యలు ప్రతి విద్యార్థి విధిగా పాటించాలని కంటి వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనివాసులు విద్యార్థులకు తెలిపారు. శనివారం పట్టణంలోని యల్లమంద క్రాసు దగ్గర జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు కళ్లకలక వ్యాధి నివారణ చర్యలు అంశంపై చికిత్సలు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇదో సీజినల్ వచ్చే కంటి సమస్య అని ఆందోళన వద్దని కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే నిరోధించవచ్చునని ఎవరికైనా కళ్లు ఎగ్రా కనిపిస్తే వారి నుంచి దూరంగా ఉండాలన్నారు. ఒక గదిలో విశ్రాంతి తీసుకోవాలి, వారికి దూరంగా ఉండాలి, చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని, ఒక వేళ కళ్లు ఎగ్రా మారితే వాటిని చేయితో నలిపే ప్రయత్నం చేయరాదన్నారు. ప్రయాణాలు చేయవద్దని , ఫోన్లు, టీవీలు చూడవద్దు అన్నారు. డాక్టర్‌ను సంప్రదించి చుక్కల మందును గంట గంటకు వేసుకోవాలని వైద్యులు శ్రీనివాసులు తలపుల పీహెచ్‌సీ వైద్యాధికారి రమేష్‌రెడ్డి సంయుక్తంగా విద్యార్థులకు చికిత్సలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రమేష్‌రెడ్డి, పర్యవేక్షకులు కుసుమ, భార్గవి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకాపా సింహాద్రిపురం మండలాధ్యక్షుడిగా శ్రీకాంత్‌రెడ్డి

**పులివెందుల, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :**



పులివెందుల నియోజకవర్గంలోని సింహాద్రిపురం వైఎస్ఆర్‌సీపీ మండలాధ్యక్షుడిగా దేవిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డిని వైఎస్ఆర్‌సీపీ అధిష్టానం నియమించింది. శ్రీకాంత్‌రెడ్డి సింహాద్రిపురం మండలంలోని కోవరంగుట్టపల్లెలో జన్మించారు. తన రాజకీయ జీవితం ప్రారంభించినప్పటి నుండి ఈయన వైఎస్ కుటుంబ సభ్యులు ప్రాతినిథ్యం వహిస్తున్న పార్టీలోనే పనిచేస్తూ వస్తున్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్‌సీపీ పెట్టిన సమయంలో కూడా ఈయన జగన్ వెంటే ఉండి పార్టీ కోసం కష్టపడి పనిచేశారు. వైఎస్ భాస్కర్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలకు సింహాద్రిపురం మండలంలో నమ్మకస్తుడిగా నిలిచారు. ప్రతి ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జైలులో ఉన్న సమయంలో కూడా పార్టీ సూచించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కోవరంగుట్టపల్లె ఎంపీటీసీగా పోటీచేసి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీకాంత్‌రెడ్డి మీద ఉన్న నమ్మకంతో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడిగా పార్టీ తరపున ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ పదవిని కూడా చాకచక్యంగా బాధ్యతలు నెరవేర్చి మండల, ప్రజల మన్ననలను పొందాడు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డిలు నా మీద నమ్మకం ఉంచి ఇచ్చిన ఈ బాధ్యతను మండలంలోని అందరినీ కలుపుకుని పోతూ పార్టీ అభివృద్ధికి పాటు పడుతూ నమ్మకాన్ని వొమ్ము చేయకుండా పనిచేస్తాను అని తెలిపారు.పలువురు నాయకులు, ప్రజలు శ్రీకాంత్‌రెడ్డిని కలిసి పూలమాలలు, బొకేలు ఇచ్చి అభినందించారు.

# వైకాపా అధ్యక్షునిగా ఎంపికైన చంద్ర ఓబుళరెడ్డి

**వేంపల్లె, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :**



వైకాపా వేంపల్లె మండల అధ్యక్షునిగా కె. చంద్ర ఓబుళరెడ్డి ఎంపికయ్యారు. వైకాపా అధిష్టానం ఆదేశాల మేరకు ఆయన రెండోసారి మండల అధ్యక్షునిగా బాధ్యతలు వహించనున్నారు. గత 3 దశాబ్దాలుగా వైఎస్ఆర్ కుటుంబంతో కలిసి పార్టీలకు అతీతంగా సేవలు అందిస్తున్నారు. దివంగత వైఎస్ఆర్ పాలనలో ఆయన ఏపీఎండీసీ డైరెక్టరుగా పనిచేశారు. వైఎస్ఆర్ తనయుడు సీఎం జగన్ పాలనలో ఏపీఐఐసీ డైరెక్టరుగా నియమితులై సేవలు అందిస్తున్నారు. రెండోసారి పార్టీ మండల అధ్యక్షునిగా నియామకమైన సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేసి ఆయనకు అభినందనలు తెలిపారు.

# కొనసాగుతున్న నిరసన రిలే నిరాహార దీక్షలు

**కమలాపురం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:**



మాజీ ముఖ్యమంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, సి.కె.దిన్నె టీడీపీ నేత డా.కృష్ణకిశోర్‌కుమార్‌రెడ్డి లు పాల్గొని రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు. ఈ రిలే నిరాహారదీక్షల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మోత కార్యక్రమం

**లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:**

మాజీ సీఎం నారా చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం లక్కిరెడ్డిపల్లె మూడు రోడ్ల కూడలిలో మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి కాలాడ ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఉమాపతిరెడ్డి ఆధ్వర్యంలో డప్పులు, విజిల్స్‌తో మోత మోగించే కార్యక్రమం చేపట్టారు. సైకో ప్రభుత్వం పోవాలి, సైకిల్ రావాలని నినాదాలు చేస్తూ డప్పులు మోత మోగించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు డా.సంఘం ప్రధాన కార్యదర్శి డా.షఫీనాయక్, టీడీపీ నాయకులు వాసుదేవరెడ్డి, రవిశంకర్‌రెడ్డి, రాజా, కోనంపేట సర్పర్ లక్ష్మీనారాయణ, సిద్దక వెంకటరామిరెడ్డి, నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గంగయ్య, అజంతుల్లా, అన్వర్, చెంద్రాయుడు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హంతకులను అరెస్టు చేయడంలో పోలీసులు విఫలం

**పీలేరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:**



మండలంలో మాలమహానాడు కార్యాలయంలో రాయలసీమ జిల్లాల సహాయ కార్యదర్శి నగిరిమడుగు సుభాష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్‌కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం వేణుగోపాల్ పురానికి చెందిన యువతిని హత్యచేసిన హంతకులను అరెస్టు చేయడంలో పోలీసులు విఫలమైయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెప్టెంబరు 17న సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిన కుమారి భవ్యశ్రీని ముగ్గురు ఆగంతకులు అత్యంత దారుణంగా లైంగిక దాడి చేసి అమ్మాయి కనుగుడ్లు పెరికేసి తన జుట్టు మొత్తం మొత్తం కత్తిరించి హత్యచేసి బావిలో పడవేసిన సంఘటన జరిగి 13 రోజులు అవుతుంది ఇంత వరకు నిందితులను గుర్తించలేదు, ఈసంఘటన అత్యంత భయంకరమైన హేయమైన చర్యగా పరిగణించవచ్చు, ఈహత్య సంఘటన దిశ హత్య కంటే భయంకరమైదని, దిశ చట్టం రూపొందించి దిశ పోలీసు స్టేషన్‌లు వచ్చాయి, కానీ భవ్యశ్రీ కేసు మాత్రం ఇంతవరకు ఎటువంటి పురోగతి లేదు, నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చొరవతో దిశకు పూర్తిగా న్యాయం జరిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి హత్యకు గురైన భవ్యశ్రీ కుటుంబాన్ని ఆదుకుని హంతకులను వెంటనే అరెస్టుచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాలమహానాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున, మండల కార్యవర్గ సభ్యులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పురుషుల కళాశాలలో స్వచ్ఛతా సేవా కార్యక్రమం

**వైవీయూ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:**



గాంధీజీ 150వ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న తరుణంలో శనివారం ప్రభుత్వ పురుషుల కళాశాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి మరింత ఊపునిస్తూ పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా స్వచ్ఛతా సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రధానాచార్యుడు డా.రవీంద్రనాథ్, ప్రోగ్రాం ఆఫీసర్ డా.వై.సావిత్రి, పి.శివరామకృష్ణలు మాట్లాడుతూ స్వచ్ఛత పరిసరాలను పరిశుభ్రత చేసుకోవాలని తద్వారా అన్ని విధాలా ఆరోగ్యంగా ఉంటామని స్వచ్ఛత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాగేశ్వర్‌రెడ్డి, వెంకటలక్ష్మి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, బోధన ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆడపిల్ల భారం కాదు.. ఆణిముత్యం

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:**



బాల్య వివాహం చేయాలనుకునే వారికి అడ్డు కట్ట వేస్తున్నామని మహిళా పోలీస్ మీనా అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీకృష్ణదేవరాయ సచివాలయంలో మహిళా పోలీస్ కన్వీనర్ ఆధ్వర్యంలో సచివాలయం పరిధిలోని 10 మంది వ్యక్తులను కమిటీలో సభ్యులుగా ఏర్పాటు చేశారు. ఎస్.కె.డి.నగర్ సచివాలయం నందు బాల్య వివాహాలను అరికట్టాలని ప్రత్యేక కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వార్డు కౌన్సిలర్ సత్యనారాయణతో పాటు వార్డు అడ్మిన్ కౌసర్ జహా, మహిళా సంరక్షణ కార్యదర్శి మీనాలు మాట్లాడుతూ సచివాలయాల పరిధిలో ఎక్కడా బాల్యవివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. రహస్యంగా బాల్య వివాహాలు చేయా లనే వారికి అడ్డుకట్ట వేయాలని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే పోలీసుల దృష్టికి తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, కౌన్సిలర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి పూజలు

**గోపవరం,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త;**



మండలంలోని వల్లెరవారిపల్లెకు సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి భా ద్రపద మూడవ శనివారం భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజాభిషేకాలను నిర్వహించారు.నరసింహ స్వామి అమ్మ వార్లకు ద్రాక్ష పండ్లతో చేసిన అలంకరణను కన్నుల పండుగగా భక్తులు దర్శించుకొన్నారు.శ్రీ కాలహస్తి ఆలయ ట్రస్టు బోర్డు మెంబర్ మల్లికారు జ్ఞనరెడ్డి,స్వామి కార్యక్రమంలో పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేసారు.ఆలయ పూజారి పెంచలయ్య అందించే సేవల పట్లా ప్రజలు ఆనందోత్సాహాలను వ్యక్తంచేస్తోన్నారు.స్వామి కార్యక్రమం వీడియో ద్వా రా సుదూర ప్రాంతాలకు ప్రసారం అయింది.బ్రాహ్మణపల్లెకు చెందిన వేముల రమణయ్య ధర్మపత్ని జయలక్ష్మమ్మల ఆర్ధిక సహకారంతో ఆలయం వద్ద అన్నదా న కార్యక్రమం జరిగింది,గ్రహ దోషాలకు గురైన వారికోసం ప్రత్యేక పూజలను నిర్వహించారు.కార్యక్రమంలో పెద్దలు తదితరులు పాల్గొన్నారు.ప్రతి వారం నరసింహ స్వామికి నిర్వహించే ఈ ప్రత్యేక పూజల వల్ల ఎంతో మంది భక్తులు చీడ పీడలనుంచి విముక్త పొందుతున్నారు.

# సంపూర్ణ ఆరోగ్యంతోనే అభివృద్ధి సాధ్యం

## – ఈఓపిఆర్‌డి షేక్ హసీన

**గోపవరం,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త;**



సంపూర్ణారోగ్యం తోనే సమాజాభివృద్ధి సాధ్యం అవుతుందని ఈఓపిఆర్‌డి షేక్ హసీన అన్నారు, మండలంలోని ఎస్ రామాపురం గ్రామంలో ప్రత్యేక సమావేశాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె విలేఖరులతో మాట్లాడుతూ అక్టోబర్ 4న రామాపురంలో నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరచుకోవాలన్నారు.ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు ప్రణాళికలను సిద్ధం చేసారు.అదే విదంగా అక్టోబర్ 2న గాంధీ జయింతి వేడుకలలో ప్రతి ఒక్కరూ సుబ్రతను పాటించాలన్నారు.క్యాక్రమంలో ఆ గ్రామ సర్పంచి రాధాకృష్ణారెడ్డి, కార్యదర్శి వెంకటసుబ్బయ్య,వాలెంటర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

## బ్రహ్మంగారి హుండీల ఆదాయం రూ.21లక్షలు



బ్రహ్మంగారిమఠం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :

జగద్గురువు శ్రీశ్రీ శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కి కానుకల ద్వారా భక్తులు సమర్పించుకున్న హుండీలను ఆలయ ప్రాంగణంలో లెక్కించగా 21 లక్షల 10315 రూపాయలు ఆదాయం ఆదాయం వచ్చినట్లు పిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమం పూర్వపు మఠాధిపతి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. నాలుగు హుండీ లు లెక్కించగా బంగారం 18 గ్రాములు వెండి 425 గ్రాములు 45 రోజులు సంబంధించిన హుండీలను లెక్కించారు. పూర్వపు మఠాధిపతి కుమారులు శ్రీ వేంకటాద్రి స్వాములవారు శ్రీ దత్తాత్రేయ స్వామి నంద్యాలకు చెందిన దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ శశికుమార్ మరియు మేనేజర్ ఈశ్వరయ్య చారి,సమక్షంలో నిర్వహించారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు ఉన్నారు.

## నాల్గవ విడత వారాహి యాత్ర విజయవంతం కావాలి

– ఎల్లటూరు శ్రీనివాసరాజు



రాజంపేట,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త;

నాల్గవ విడత వారాహి యాత్ర విజయవంతం కావాలని కడప,రాజంపేట ఉమ్మడి జిల్లాలకు చెందిన జనసేన ప్రధాన నాయకులు డిఆర్డిపి మాజీ రాష్ట్ర అధికారి ఎల్లటూరి శ్రీనివాసరాజు అన్నారు.శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జన సేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాన్ గారు ప్రారంభించే నాల్గవ విడత వారాహి యాత్రను విజయ వంతం చేసేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు.శ్రీనివాసరాజుకు స్వయానా తమ్ముడైనా మాజీ జడ్పిటిసి ఎల్లటూరు శివరామరాజు,మరియూ రాజంపేట జనసేన నాయకులు కార్యకర్తలు వారాహి యాత్రను విజయవంతం చేసేందుకు ఇప్పటకే ప్రణాళికలను సిద్దం చేయడం జరిగిందన్నారు..కార్యక్రమం విజయ వంతం కావాలని మన్నారు ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించామన్నారు.కార్యక్రమంలో పివిఆర్ కుమార్,చిట్టే బాస్కర్,పత్తి నారాయణ,మౌలా,రాజ ఆచారి,నాసర్‌ఖాన్,సాయి రాజు,మురళీధర్‌రాజు,కట్టారు బాబు,చింతల శివ,నాని,కిరణ్ పాల్గోన్నారు.

## రాష్టంలో ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే జగనన్న ఆశయం

ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త



రాష్టంలో ప్రజలు సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉండాలనే ఉన్నత ఆశయంతోనే రాష్టవ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి అధ్యక్షతన జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్‌లు, సచివాలయ ఉద్యోగులు, వైసిపి స్థానిక నేతలు ప్రతిఒక్కరు కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిలో వారి ఆరోగ్య వివరాలు తెలుసుకుని అవసరమైన వివరాలను నమోదు చేయాలన్నారు.మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ఉన్నత లక్ష్యంతో ప్రతిఒక్కరికి మెరుగైన వైద్యం అందించేందుకు రూపొందించిన ఈ కార్యక్రమాన్ని ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్ధన్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ మర్రి రవి, వైసిపి పట్టణ అధ్యక్షుడు కృష్ణారావు, కౌన్సిలర్‌లు పసుపులేటి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. అలాగే నందలూరు, సిద్దవటం మండలాల్లో కూడా ఎమ్మెల్యే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ప్రారంభించారు.

## ప్రతి పేదవాడికి ఉచితంగా వైద్యం

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



ప్రతి పేదవాడికి ఉచితంగా వైద్యం అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని పందిళ్లపల్లె గ్రామ పంచాయతీలో సర్పంచ్ బాబు, ఎంపీటీసీ ఎల్లమ్మలతో కలిసి నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద వాడికి రూపాయి ఖర్చు లేకుండా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రముఖ వైద్యులతో పరీక్షలు నిర్వహించి వైద్యం చేయడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉదయ్ శంకర్ రాజు, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీటీసీలు లక్ష్మీనారాయణ, జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్ సిద్దక నాగిరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు నారాయణరెడ్డి, మల్‌రెడ్డి,భాస్కర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, ఈవోపీఆర్డీ పట్నాయక్, కోనంపేట దేవలంపల్లె పీహెచ్‌సీ వైద్యులు, ఆశా,అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య ద్వారా విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య అధ్యక్షులు పోతుల వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక శ్రీహరి డిగ్రీ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. డా.అనంత ప్రహల్లాదన్, ఆదర్స్, విజయ్‌లు దాదాపు 300 మందికి ఉచిత వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశారు. అనంతరం వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ అన్నప్రసాద వితరణ, వస్త్రాల పంపిణీ, ఉచిత వైద్య శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలను లయన్స్ క్లబ్ ద్వారా మరింత విస్తృతంగా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు బోగాల కొండారెడ్డి, వెంకటేశ్వరరావు, మహబూబ్‌బాషా, రాఘవేంద్ర వర్మ, డా.రంగనాథరెడ్డి, ఆల్‌ఫోన్స్ రెడ్డి, జనార్ధన్‌రాజు, దేవతతి, రవి తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో గంట మోగిద్దాం..

పులివెందుల, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :



తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా తెదేపా అధిష్టానం నిరసన కార్యక్రమాలు చేపడుతూ వస్తోంది. ఇందులో భాగంగా సెప్టెంబరు 29న రాత్రి 7.00గంటల సమయంలో తాడేపల్లె గూడెంలో నివసిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినిపించేలా గంట మోగిద్దాం అనే కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం మేరకు పులివెందుల నియోజకవర్గంలోని పులివెందుల పురపాలిక పరిధిలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు చంద్రబాబునాయుడుకు మద్దతుగా పలు రకాల వాయిద్యాలతో గంట మోగించారు. చంద్రబాబునాయుడుపై మోపిన తప్పుడు కేసుల నుండి బయటకు వస్తారని, వచ్చే ఎన్నికల్లో తెదేపా విజయం సాధిస్తుందని మద్దూరి వెంకట రామిరెడ్డి అన్నారు. చిన్నారులు, తెదేపా అభిమానులు ఉత్సాహంగా గంట మోగిద్దాం కార్యక్రమంలో పాల్గొన్నారు.

**– ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి ఇంటి వద్ద ః**

పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి తన నివాసంలో శనివారం సాయంత్రం గంట మోగిద్దాం కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణంలోని తన నివాసంలో సతీమణి ఉమాదేవి, తెదేపా శ్రేణులతో కలిసి చంద్రబాబునాయుడుకు మద్దతుగా గంట మోగించారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు వరం

– వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి

గాలివీడు, సెప్టెంబర్ 30(ప్రభాతవార్త):



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరం అని మండల వైకాపా అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పూలికుంట గ్రామ సచివాలయం పరిధిలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కోటి 62 లక్షల కుటుంబాలు ఆరోగ్యవంతంగా ఉండాలన్న ధ్యేయంతో 45 రోజుల పాటు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తాజాగా ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఐదు దశల్లో స్క్రీనింగ్ చేస్తారని, మెరుగైన వైద్యం అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ రెఫరల్ ఆసుపత్రుల్లో చేర్చి వైద్యం అందిస్తారన్నారు. ఇప్పటికే వాలంటీర్లు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు ఇంటింటి సర్వే చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శేఖర్‌నాయక్, డాక్టర్లు డా.శంకర్‌నాయక్, డా.రాధామాధవి, డా.నాగశ్వేత, నూలివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, హెల్త్ సూపర్‌వైజర్ దేవేంద్రారెడ్డి, ఫార్మసిస్టు పద్మావతి, ల్యాబ్ టెక్నిషియన్ జోష్న, శివశంకర, ఎంఎల్‌హెచ్‌పీలు భార్గవి, మానస, చందన, అనిల్, శివజ్యోతి, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది, 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేసిన తప్పుకే చంద్రబాబుకు జైలుశిక్ష

ఎమ్మెల్యే కొరముట్ల



రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గతంలో చేసిన తప్పులకే జైలుశిక్ష పాలయ్యాడని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట పంచాయతి తంబెళ్లవారిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలోని ప్రజలందరికి ఆరోగ్యం పట్ల ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమం 45 రోజులు జరుగుతుందని ప్రతిఒక్కరు ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు.అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో 108 ఆరోగ్యశ్రీ ఏర్పాటు చేసి ఆయన రాష్ట్ర ప్రజల సురక్ష ఆరోగ్యాన్ని ఏర్పాటు చేయగా ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి వైద్యాన్ని అందించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యాన్ని అందించే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, మైనార్టీ నాయకులు ఎస్ఎ సలాం, షఫి, ఎంపిటిసి జనార్ధన్‌రాజు, నీటి సంఘం మాజీ అధ్యక్షులు పంజం వేణుగోపాల్‌రెడ్డితో పాటు ప్రముఖ వైద్యులు డాక్టర్ రమేష్, వైద్యబృందం పాల్గొన్నారు.

## రూ.21లక్షలు పలికిన ఎంఎస్ఆర్ కాలనీ వినాయకస్వామి లడ్డు

రాయచోటి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం మదనపల్లె రోడ్డు మార్గంలోని ఎంఎస్ఆర్ కాలనీలో వినాయక స్వామి వారి లడ్డు మడితాటి శ్రీనివాస్‌రెడ్డి రూ.21లక్షలకు పాట పాడి దక్కించుకున్నారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం బొజ్జ గణపయ్యను నిమజ్జనానికి ముందు లడ్డు వవేలం పాట నిర్వహించారు. హోరాహోరీగా వేలం పాటలో భక్తులు పాల్గొని పాట పాడారు. ఈ వేలంలో శ్రీనివాస్‌రెడ్డి దక్కించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు స్వామి వారి ప్రసాదాన్ని అందజేసి భారీ ఊరేగింపుతో వారి నివాసానికి లడ్డు ప్రసాదాన్ని చేర్చడం జరిగింది. వరుసగా 2వ సారి స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని శ్రీనివాసులురెడ్డికి దక్కడం పట్ల ఉత్సవ కమిటటీ సభ్యులతో పాటు ఆయన అభిమానులు, పలువురు నేతలు శుభాకాంక్షలు తెలిపి ఆనందం వ్యక్తం చేశారు.

## ఆరోగ్య సురక్ష ద్వారా మెరుగైన వైద్యసేవలు : ఎమ్మెల్యే

దువ్వూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామాల్లోని పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నట్లు మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఎడమడక గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషలిస్టు డాక్టర్లతో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా, సంపూర్ణ పోషణ, కంటి వెలుగు, 108 సేవలు, ఫ్యామిలీ డాక్టర్, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, మెరుగైన వైద్య సేవలకు వైద్యకళాశాలలు ఏర్పాటు, వైద్యశాఖలో నియామకాలు చేపట్టిందన్నారు. వీటి ద్వారా ప్రతి కుటుంబానికి రూపాయి ఖర్చు చేయకుండా సంపూర్ణ వైద్యం ప్రతి ఇంటికి అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. ముందుగా వాలంటీర్లు, ఆరోగ్యసిబ్బంది నగ్రామాల్లో పర్యటించి ఆరోగ్యం సరిగా లేని వారిని గుర్తించి వారి పేర్లు నమోదు చేసుకొని వైద్యశిబిరానికి వచ్చి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందిస్తారన్నారు. ఈ శిబిరంలో 322 మంది ప్రజలకు వైద్య సేవలు అందించినట్లు డా.సురేష్‌బాబు, రోహిణీలు తెలిపారు. డా.నిరంజన్‌రెడ్డి, సుబ్బరాయుడు స్పెషల్ డాక్టర్లతో పలువురికి వైద్యసేవలు అందించారు.కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఓబులేసునందన్, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ రమాకుమారి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జడ్పీటీసీ కృష్ణయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలి

వేంపల్లె, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :



బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని వేంపల్లె సర్పంచి రాచనేని శ్రీనివాసులు అన్నారు. శనివారం చింతలమడుగుపల్లెలోని సచివాలయంలో బాల్య వివాహాల నిర్మూలన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సర్పంచి ఆర్.శ్రీనివాసులు హాజరై మాట్లాడారు. బాల్య వివాహాలు అరికట్టడంలో అధికారులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు. 18 సంవత్సరాల వయసు నిండక ముందు పెళ్లిళ్లు చేయడంతో సంసార జీవితాన్ని మోయలేక ఎన్నో అనర్థాలకు తీరి తీస్తుందన్నారు. బాలికలకు బలవంతంగా వివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాల్య వివాహాల నిరోధక చట్టం 2007లో అమలులోకి వచ్చిందని, బాల్య వివాహాలు చేయడం వలన కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. ఆయా సచివాలయాల పరిధుల్లోని వాలంటీర్లు తమ ఇళ్ల పరిధిలోని పెళ్లిళ్ల సమాచారంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆడపిల్లలకు చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల మాతృ మరణాలు సంభవిస్తున్నాయని, ఆడపిల్లల భవిష్యత్తు బాగుండేలా సమాజంలో మార్పునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అందుకు వాలంటీర్లు, ఏఎన్ఎంలు గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు అసానయ్య, ఎంపీటీసీ పఠాన్, రహంతుల్లా, సచివాలయ కన్వీనరు నాగేష్, మహిళా పోలీసులు సునీత, అర్చన, లక్ష్మిప్రభ, మౌనిక, రోజా, శ్రీలత, మాధవిలత, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## మేనిఫెస్టో అమలుపై సీఎం వ్యాఖ్యలు హాస్యాస్పదం

వేంపల్లె, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :



ఎన్నికల మేనిఫెస్టోలోని 99శాతం హామీలు అమలు చేశామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదమని కాంగ్రెస్ కమిటి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. శనివారం వేంపల్లెలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు కుటుంబానికి రూ.12500 పెట్టుబడి సాయం, శీతలగిడ్డంగి, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, సహకార డైరీలకు పాలు సరఫరా చేసి లీటరుకు రూ.4లు బోనస్ ఇస్తామని వైకాపా తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొందన్నారు. కేవలం పెట్టుబడి సాయం కింద రూ.5వేలు కోత పెట్టిందని, మిగతా ఏ హ్యామీ కూడా అమలు కాలేదన్నారు. పీజీ విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ అమలు కాలేదని, పేదలకు 25లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పి 25వేల ఇళ్లను కూడా నిర్మించి ఇవ్వలేదన్నారు. జలయజ్ఞం కింద ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదన్నారు. సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, సకాలంలో పీఆర్సీ అమలు, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం లాంటి హామీలు అమలు కాలేదన్నారు. ముఖ్యమంత్రి అపద్దాలు చెప్పడం మానుకోవాలని తులసిరెడ్డి సూచించారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఒంటిమిట్ట సెప్టెంబర్30ప్రభాతవార్త:



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలనిరాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని మంటపంపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూప్రజల ఆరోగ్యం గురించి ఆలోచించే ముఖ్యమంత్రి ఎవరైనా వున్నరంటే ఆయన కేవలం జగన్‌మెహన్‌రెడ్డి అని అన్నారు. ప్రజల బాగోగులను గురించి ఆలోచించే ముఖ్యమంత్రి జగన్‌మెహన్‌రెడ్డి అన్నారు.వాలంటరీ వ్యవస్థద్వారా సర్వే చేయించి అనారోగ్య వ్యక్తులకుక్షుష్టంగా పరిశీలించడమే ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యమన్నారు.రాష్ట్ర ప్రజలకు వైద్యం అందేల ఈరోజు ఒక మంచి కార్యక్రమాన్ని జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఏర్పటు చేశారని తెలిపారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆపీసర్ సురేషకుమార్, ఎంపిడిఓ రెడ్డెయ్య, తహసిల్దార్ మాదవీలత, మండల వైద్యాదికారి హిమ స్వేతా,మండల వైకాపా ఆద్యక్షుడు గజ్జలశ్రీనువాసులరెడ్డి, నాయకులు కట్టానారాయణ. రమణ,రఘురాం రెడ్డి, సర్పంచ్ శేఖర్‌రెడ్డి,మండల ఆదికారులు, ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గోన్నారు.

## ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలన్నదే జగనన్న ఆరోగ్య సురక్ష

– ఎమ్మెల్యే డా.సుధా

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాలన్నదే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని ఎమ్మెల్యే డా.సుధా, మున్సిపల్ ఛైర్మన్ వాకమల్ల రాజగోపాల్‌రెడ్డి, అడా ఛైర్మన్ సింగసాని గురుమోహన్‌తో పాటు పలువురు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.చంద్రహాసరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 450 మందికి పైగా ఊపిరితిత్తులు, చిన్నపిల్లల సమస్యలు పలు రకాల వైద్య పరీక్షలను సంజీవిని మల్టీ స్పెషాలిటీ డాక్టర్ కె.సుమన్, రిమ్స్ వైద్యులు సురేష్‌కుమార్, రాజేష్, మరియు కోట వీధి ఆసుపత్రి డా.సౌమ్య, డా.తేజ్‌దీప్‌తో పాటు పలువురు వైద్యుల ఆధ్వర్యంలో పలువురికి వైద్య పరీక్షలు ఎనిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సుధా, మున్సిపల్‌ఛైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, అడా ఛైర్మన్ గురుమోహన్‌లు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నదే ఆయన ముఖ్య ఉద్దేశమని అందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపాలిటీ, మరియు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ముంగిటకే వైద్య పరీక్షలు నిర్వహించి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా అన్ని పీహెచ్‌సీల పరిధిలో డాక్టర్లు ప్రజల వద్దకు వెళ్లి డయాగ్నోస్టిక్ హెల్త్ క్లినిక్‌లు నిర్వహిస్తారని అంతేకాకుండా పలు ర్యాపిడ్ పరీక్షలు, బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ మలేరియా, డెంగీతో పాటు పలు రకాల వైద్య పరీక్షలను గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు చేసేందుకు కృషి చేస్తారన్నారు. అనంతరం పలువురికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. గోపవరం, రాజుపాలెం, మండలాల్లోని జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్లు గోపాలస్వామి, సాయికృష్ణ, బిజ్జం రమణ, అనీల్‌కుమార్‌రాజు, ప్రతాప్‌కుమార్, రవితేజ, కౌన్సిలర్ బిజ్జం రాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, వైద్యసిబ్బంది, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ తీర్థం పుచ్చుకున్న యువనాయుడు హనీఫ్



కలికిరి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:

కలికిరిలో శనివారం రాజంపేట ఎపార్లమెంటు సభ్యుడు పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సమక్షంలో కలికిరి మండలం మైనార్టీ జేసీ అధ్యక్షుడు ఎస్.హనీఫ్ తన వంద మంది అనుచరులు, వారి కుటుంబాలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తతీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఎంపీ వెంకట మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీ మాట్లాడుతూ వైసీపీలో యువకులు పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంకా పార్టీలోకి యువత మరింత మంది రావాలని ఆయన పిలుపునిచ్చారు. అదే విధంగా తనపై నమ్మకంతో వైసీపీలోకి వచ్చిన షేక్ హనీఫ్‌కు మరింత నమ్మకం ఉంచి పని చేస్తే మంచి బాధ్యతను అప్పగిస్తామని పార్టీలో చేరిన యువతకు భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే, ఎంపీలు పార్టీలో చేరిన హనీఫ్ ఇంటికి వెళ్లి హనీఫ్ ఇచ్చిన తేనీటి విందును తీసుకున్నారు. స్థానిక మహిళలు అధిక సంఖ్యలో వచ్చి ఎంపీకి హనీఫ్ తరుపున ఘన స్వాగతం పలికారు. తమకు వాటర్ ప్లాంట్ మంజూరు చేయాలని, అదే విధంగా డ్రైనేజీ కాలువలు నిర్మించాలని ఎంపీని స్థానిక మహిళలు కోరారు. అనంతరం ఎంపీని, ఎమ్మెల్యేని హనీఫ్ అతని అనుచరులు భారీ గజమాలతో సన్మానించారు. శనివారం కలికిరికి ఎంపీ, ఎమ్మెల్యేలు రావడంతో వైసీపీలో యువకులు అధిక సంఖ్యలో చేరడంతో వైసీపీలో నూతనోత్తేజం నెలకొం ది. దీంతో వైసీపీకి మరింత బలం చేకూరిందని పలువురు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కమిషన్ ఛైర్మన్ డా.ఇక్బాల్ అహ్మద్‌ఖాన్, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ ఛైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, పీలేరు నియోజకవర్గం వైసీపీ పరిశీలకులు సహదేవరెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, కలికిరి మండలం వైసీపీ కన్వీనర్ చింతల రమేష్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

-ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:

రాయచోటి పట్టణంలోని ఠానా-సుండుపల్లె బైపాస్ నాలుగు వరుసల రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. పట్టణంలో జరుగుతున్న సుండుపల్లె బైపాస్ రహదారి పనులను మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్‌బాషా, ఆర్అండ్‌బీ, మున్సిపల్ అధికారులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పరిశీలించారు. విస్తరణ పనులలో భాగంగా డ్రైనేజీ కాలువలను అనుసంధానం చేయాలని సూచించారు. పనులను త్వరితగతిన నాణ్యంగా, ప్రజలకు అంతరాయం కలగకుండా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ కడప, అన్నమయ్య జిల్లాల ఎస్ఈలు మహేశ్వరరెడ్డి, సహదేవరెడ్డి, డీఈ వెంకట సుబ్బయ్య, ఏఈఈ గిరీశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, వైస్‌ఛైర్మన్ ఫయాజుర్ రెహమాన్, వైఎస్ఆర్‌సీపీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, షబ్బీర్, కౌన్సిలర్లు ఆసీఫ్, ఆలీఖాన్, కొలిమి చాన్‌బాషా, గౌస్‌ఖాన్, ఫయాజ్ అహమ్మద్, రౌనక్, రియాజ్, నాయకులు రియాజుర్, రెహమాన్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

– ఎంపీడీవో విజయారావు



ఓబులవారిపల్లె, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాలనను అందిస్తున్నారని ఎంపీడీవో విజయారావు సూచించారు. శనివారం మండల పరిధిలోని చిన్నఓరంపాడు సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. స్పెషలిట్టు వైద్యులు ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడంతో పాటు ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా ఆరోగ్యశ్రీ ద్వారా చేసేందుకు రెఫర్ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు రమేష్‌రెడ్డి, నారాయణరెడ్డి, పెంచలయ్య, ఎంపీటీసీ సభ్యులు దుర్గాప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ రామమోహన్ కార్యదర్శి భారతి, వైద్యులు గురుమోహన్, వైద్యసిబ్బంది ద్వాక్రా మహిళలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రుని హుండీ ఆదాయం రూ.26,51,920

రాయచోటి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:

శ్రీభద్రకాళీ సమేత శ్రీ వవీరభద్రస్వామి దేవస్థానంలో పర్మినెంట్ హుండీలు గత 6వ తేదీ నుంచి ఈనెల 30 వరకు అనగా 86 రోజులకు రూ.24,20,830 అలాగే అన్నదానం హుండీ నందు రూ.2,31,090 వచ్చింది. దేవాదాయ తనిఖీ అధికారి జనార్దన్ పర్యవేక్షణలో జరిగింది. మొత్తంగా 26,51,920 తో పాటు వెండి వస్తువులు తదితర కానుకలు వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ శ్రీమతి పోలంరెడ్డి విజయ, ఆలయ ఈవో డి.వి.రమణారెడ్డి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.


GOUTHAMI INSTITUTE OF TECHNOLOGY
& MANAGEMENT FOR WOMEN
(Approved by AICTE New Delhi, S.B.T.E.T, AP & Afficiated to JNTUA)
Sai Nagar, Peddasettypalli (Vi), Proddatur, Kadapa (D.t), A.P.
gitamw.pdtr@gmail.com, Phone Number:9848349885, 9849570557.
SPOT ADMISSIONS FOR POLYTECHNIC
(AP POLYCET-2023)
DIPLOMA COURSES : DCME, DECE, DEEE
The Candidates who have passed 10th class and qualified/ Not qualified in Polycet-2023. The Candidates can attend the spot admissions with original certificates and required fee on 03-10-2023 (Tuesday) at 10.00 AM in the college premisses. Admissions made as per guidlines given by convenor, AP POLYCET-2023.
- PRINCIPAL



వార్త

ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్
విలేకర్లు కావలెను
తెలుగు దినపత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దినపత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను
కావలసిన సెంటర్లు
అన్నమయ్య జిల్లా :
బి.కొత్తకోట, పెద్దతిప్పసముద్రం, మొలకలచెరువు, నందలూరు, చిట్వేలి
వైఎస్ఆర్ జిల్లా : ముద్దనూరు, యర్రగుంట్ల, మైలవరం, పెద్దముడియం, బద్వేల్ రూరల్, జమ్మలమడుగు రూరల్, వల్లూరు, చెన్నూరు
ఇంటర్వ్యూ తేది : 02-10-2023
మీ పూర్తి బయోడేటాతో క్రింది చిరునామాలో సంప్రదించలరు
వార్త కార్యాలయం, హౌసింగ్ హోర్డు కాలనీ, కడప.
సెల్ : 9848787289, 9491490468.